రిపోర్టర్లు కావలెను

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లా నందు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 273 | కర్నూలు | శుక్రవారం, 16 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి జిల్లాల నందు బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675


# రాష్ట్రంలో చాలా మార్పు కనిపిస్తోంది

- రాష్ట్రంలో పాలనకు వాలంటీర్లే సాక్ష్యం
- వాలంటీర్లల సేవలను ప్రశంసించిన సిఎం జగన్

**అమరావతి, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ప్రజల గుమ్మం ముందుకు తీసుకెళ్తు.. సేవలందిస్తున్న వలంటీర్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గురువారం నగదు పురస్కారాలతో సత్కరించింది. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ వాలంటీర్ల సేవలను ప్రశంసించారు. గత నాలుగున్నర సంవత్సరాలుగ వారు చేస్తున్న సేవలను అభినందించారు. రాష్ట్రంలో చాలా మార్పు కనిపిస్తోందని సీఎం జగన్ పేర్కొన్నారు. తన పాలనకు వాలంటీర్లే సాక్ష్యం అన్నారు. వారంత మరో రెండు నెలలు కష్టపడాలని కోరారు. తన పాలనలో ప్రతి ఎన్నికలకు విజయం వాలంటీర్లే కావాలని చెప్పారు. జన్మభూమి కమిటీలు దోపిడీ కోసం పుడితే.. వాలంటీర్లు వ్యవస్థ ప్రజలకు సేవ చేసేందుకే పుట్టిందన్నారు. నేడు ప్రతి పథకం, ఇంటింటికి అందుతున్నాయి అంటే అందుకు కారణం వాలంటీర్లే అన్నారు. ఇదేవిధంగా మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటే ఆంధ్రరాష్ట్రంలో పేద వాడి భవిష్యత్తు మారుతుందని హామీ ఇచ్చారు. చంద్రబాబు హైదరాబాద్‌లో ఉంటూ.. ఇతర రాష్ట్రాల హామీలను కలిపి కిచిడి చేసి ఒక మేనిఫెస్టో తయరు చేస్తారని ఎద్దేవా చేశారు. ప్రజల కష్టలకు సమాధనంగా తమ మేనిఫెస్టో ఉంటుందన్నారు. గతంలో ఏ మంచి చేయని చంద్రబాబు ఇప్పుడు రూ.1.26లక్షల కోట్లు ఇస్తాను అని చెప్పడం మరో మోసం అన్నారు. చంద్రబాలు కలిసిన ఇతర పార్టీల కూటమిని ఎదుర్కునేందుకు అందరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పేద వాడి భవిష్యత్తు మారాలంటే మళ్లీ వైసీపీతోనే సాధ్యం అని జగన్ అన్నారు.



# ఎన్నికల బాండ్లుపై సుప్రీం తీర్పుపై కాంగ్రెస్ హర్షం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ఈసీ తీరుపై విమర్శంచింది. ఈ విమర్శలకు రాహుల్ గాంధీ స్పందించారు. ఎన్నికల బాండ్లను మోదీ సర్కారు కమీషన్లకు మాధ్యమంగా మార్చేసిందని ఆయన అన్నారు. ఇది ఈ రోజు కోర్టులో రుజువైందన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ట్విటర్‌లో స్పందిస్తూ.. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ఎన్నికల బాండ్ల పథకం.. రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాకుండ, పార్లమెంట్ ఆమోదించిన రెండు చట్టాలను కూడా ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. నోట్ల కంటే ఓట్లకే ఎక్కువ శక్తి ఉంటుంది అనే వాస్తవాన్ని ఈ తీర్పు బలపర్చిందన్నారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందన్నారు. చందాలిచ్చే దాతలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తు.. మోదీ ప్రభుత్వం అన్నదాతలకు పదే పదే అన్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది నిజమైతే.. రాజకీయ పార్టీలతో సమావేశమయ్యే విషయంలో ఈసీ ఎందుకింత మొండితనంగా వ్యవహరిస్తుందని ఆయన ప్రశ్నించారు. వీవీప్యాట్ల సమస్యలపై రాజకీయ పార్టీలతో ఈసీ ఎందుకు సమావేశం కావడం లేదు అన్నారు. ఈ అంశాన్ని కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని విశ్వాసిస్తునట్లు తెలిపారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఎన్నికల బాండ్ల పథకం సమాచార హక్కు, ఆదాయపు పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని పేర్కొంది. దీంతో ఇది క్విడ్ ప్రోకోకు దారితీసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఎన్నికల బాండ్ల జారీని ఎస్‌బీఐ నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారి చేసింది.

# అడ్డగోలు ఇసుక దోపిడీ

- వైసీపీ అక్రమాలకు అడ్డూఅదుపు లేదు
- ఇసుక దోపిడీని ప్రశ్నిస్తే దాడి చేస్తారా..?
- వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బాబు



**అమరావతి, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

విలేకరి పరమేశ్వరరావుపై ఇసుక దొంగలు చేసిన దాడిని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఖండించారు. అడ్డగోలు ఇసుక దోపిడీని వెలుగులోకి తెస్తే ప్రాణాలు తీస్తారా? అని ఆయన ప్రశ్నించారు. వైఎస్ జగన్ సీఎం అయిన నాటి నుంచి వైసీపీ అక్రమాలకు అడ్డూఅదుపులూ లేకుండా పోయిందన్నారు. వారి అక్రమాలను ఎండగడుతున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతున్నారని ఆయన మండిపడ్డారు. పరమేశ్వరరావుపై దాడి చేసిన గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు జరగుతున్నాయని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖలు ఎన్జీటీకి నివేదికలు ఇచ్చాయన్నారు. ఇంత జరగుతున్నా కలెక్టర్లు కూడా పట్టనట్లు వ్యవహరించడం దారుణమని ఆయన ధ్వజమెత్తారు. అధికార వైసీపీ నేతల ఇసుక మాఫియాపై భవిష్యత్తులో చర్యలు తప్పవని చంద్రబాబు హెచ్చరించారు.

## జగన్ అవినీతిపై సీబీఐ విచారణకు ఆదేశించండి

- హైకోర్టులో రఘురామ పిటిషన్

**అమరావతి, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

సీఎం జగన్ తన అనుయాయులకు లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకున్నారని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని ఎంపీ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. జగన్ అవినీతికి పాల్పడ్డారని, సీబీఐ కేసులో తనతోపాటు ఉన్నవారికి మేలు జరిగేలా వ్యవహరించారని పిటిషనర్ తరఫు న్యాయవాది ఉన్నం మురళీధర్ వాదనలు వినిపించారు. పిటిషనర్‌పై క్రిమినల్ కేసులు ఉన్న విషయం చెప్పలేదని ప్రభుత్వం తరఫున ఏజీ వాదనలు వినిపించారు. పిటిషనర్, సీఎంకు మధ్య విభేదాలు ఉన్నాయని, పిల్ వేసేందుకు అనర్హుడని పేర్కొన్నారు. తదుపరి విచారణను న్యాయస్థానం మార్చి 4కి వాయిదా వేసింది.

# రాష్ట్రంలో పర్యావరణాన్ని చెరపట్టారు

- మద్యం, ఇసుక అక్రమార్జనతోనే ఎన్నికలకు వైకాపా
- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

**అమరావతి, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

మద్యం, ఇసుక, గనుల అక్రమార్జన సొమ్ముతో వైకాపా ఎన్నికలకు సిద్ధమైందని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. ఇసుక అక్రమ తవ్వకాలపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు, నదీ తీరంలో భారీ యంత్రాలతో చేస్తున్న దోపిడీపై నేతలకు పవన్ వివరించారు. గుంటూరు జిల్లా పరిధిలోని కృష్ణా నదిలో అడ్డగోలుగా తవ్వేయడం వల్లే ఆ గుంతల్లో పడి సుమారు 26 మంది దుర్మరణం చెందారని చెప్పారు. రాష్ట్రంలో పర్యావరణాన్ని చెరపట్టి ఇసుకను దోచేస్తున్నారని మండిపడ్డారు. అధికార యంత్రాంగం కూడా అక్రమాలకు అడ్డు చెప్పకుండా మౌనంగా ఉండిపోవటం బాధాకరమన్నారు. అధికారులు కూడా ఇందుకు సంబంధించిన కేసుల్లో బాధ్యులవుతారని హెచ్చరించారు. వైకాపా పాలకులకు ప్రజా క్షేమం ఏనాడూ పట్టలేదని.. వారు అధికారంలోకి రాగానే ఇసుక దోపిడీ కోసం భవన నిర్మాణ కార్మికుల్ని రోడ్డునపడేశారని గుర్తు చేశారు. విలేకరి పరమేశ్వరరావుపై దాడి అప్రజాస్వామికమన్న పవన్.. ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.



# పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు

- రాయ్‌బరేలీతో మా కుటుంబ బంధాన్ని మాటల్లో చెప్పలేను
- మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు
- రాయబరేలీ వాసులకు సోనియా గాంధీ లేఖ

**రాయబరేలీ, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, ఎంపీ సోనియా గాంధీ తన నియోజక వర్గమైన రాయబరేలీ వాసులకుఒక లేఖ రాశారు. నేడు రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన సోనియా.. ఇన్నాళ్లుగా తమ కుటుంబాన్ని ఆదరించిన రాయబరేలీ వాసులను ఉద్దేశిస్తూ రాసిన ఆ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ‘ పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు. రాయ్‌బరేలీతో మా కుటుంబానికి ఉన్న బంధాన్ని మాటల్లో చెప్పలేను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మీరు మా మామగారైన ఫిరోజ్ గాంధీని మీ ప్రతినిధిగా లోక్‌సభకు పంపారు. ఆ తర్వాత మా అత్తయ్య ఇందిరా గాంధీనీ మీరు మీ ప్రతినిధిగా ఎన్నుకున్నారు. ఊహించని పరిస్థితిలో నా అత్తగారిని, నా జీవిత భాగస్వామిని కోల్పోయిన తరువాత నేను రాయబరేలీ రావాల్సివచ్చింది. ఆ కష్టకాలంలో మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు. నన్ను రెండు సార్లు మీ ప్రతినిధిగా ఎంచుకుని లోక్‌సభకు పంపారు. నేను ఈ రోజు ఈ స్థితిలో ఉండటానికి రాయబరేలీ వాసులైన మీరే కారణం. ఈ కాలంలో నేను నా వంతుగా మీరు నామీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నించాను. పెరుగుతున్న నా వయసు, ప్రస్తుత నా ఆరోగ్య పరిస్థితి కారణంగా నేను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకొంటున్నాను. ఈ విషయం నాకు బాధ కలిగించినా.. నా మనసు మీతోనే ఉంటుంది. ఇప్పటివరకు అనేక విధాలుగా మా కుటుంబానికి అండగా నిలిచిన మీరంతా రాబోయే రోజుల్లోనూ ఇదే రీతిన మాకు అండగా నిలుస్తారని నాకు తెలుసు. త్వరలోనే వచ్చి మిమ్మల్ని తప్పక కలుస్తాను’ అని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం సోనియా ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రాయబరేలీ నుంచి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆమె కుమార్తె, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ పోటీ చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ప్రియాంక గాంధీ తొలిసారి పోటీ చేయనున్న స్థానంగా రాయబరేలీ నిలవనుంది. ఆది నుంచి గాంధీ కుటుంబానికి పట్టున్న ఈ స్థానం నుంచే ప్రియాంకా గాంధీ పోటీ చేయాలని కాంగ్రెస్ నేతలు సూచిస్తున్నారు. 2019 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోదీ హవా నడిచినా, యూపీలో అది మరింత ప్రబలంగా కనిపించినా.. రాయబరేలీలో మాత్రం సోనియా గెలిచి సత్తా చాటారు. ఎంపీగా సోనియా గాంధీ రాయబరేలీని పారిశ్రామికంగా పరుగులెత్తించారు. కపుర్తల, పెరంబూర్‌లలో ఉన్న రైలు పెట్టెల తయారీ కర్మాగారాలకు అదనంగా%ౌా% మూడవ అధునాతన కర్మాగారాన్ని రాయ్‌బరేలీలో నిర్మింపజేశారు. ఇదిగాక.. ఎన్టీపీసీ, ఎయిమ్స్, నిఫ్ట్?, నైపర్, బిర్లా సిమెంట్స్, రాయ్‌బరేలీ టెక్స్‌టైల్ మిల్లు, స్పిన్నింగ్ మిల్లు వంటి అనేక ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలు, సంస్థలను ఏర్పాటు చేయడంతో ఆమెను రాయబరేలీ వాసులు గుండెల్లో పెట్టుకుంటూ వచ్చారు. 1952లో ఫిరోజ్‌గాంధీ, 1967, 1971 లో ఇందిరాగాంధీ ఇక్కడి నుంచి ఎన్నికయ్యారు. 1977లో ఇందిరా గాంధీ.. రాజ్ నారాయణ్ యాదవ్ చేతిలో పరాజయం పాలైనా 1991 ఎన్నికల వరకు కాంగ్రెస్ అభ్యర్థులు ఈ సీటును నిలబెట్టుకుంటూ వచ్చారు. ఈ స్థానంలో 1996, 1998 ఎన్నికల్లో మాత్రమే ఈ స్థానంలో భాజపా గెలిచింది. 2004 నుంచి నేటి వరకు సోనియా గాంధీ ఈ స్థానాన్ని నిలబెట్టుకుంటూనే వచ్చారు.

# ఇది ప్రజాప్రభుత్వం..

- ప్రజలకు సేవచేయడమే మా లక్ష్యం
- తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయి
- అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రజలకు సేవచేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సామాజిక సమానత్వంలో భాగంగా బడ్జెట్‌లో కేటాయింపు చేశామని ఆయన తెలిపారు. గతంలో ఏటా బడ్జెట్‌ను 20 శాతం పెంచుకుంటూ పోయారన్నారు.గత ప్రభుత్వం రాజస్థాన్‌లో బడ్జెట్ కంటే అధికంగా ఖర్చు పెట్టారని ఆయన తెలిపారు. రాజస్థాన్‌లో రూ.2.5 లక్షల కోట్లు బడ్జెట్ పెడితే గత ప్రభుత్వం రూ.2.9 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గతంలో మాదిరిగా 20 శాతం అధికంగా బడ్జెట్ పెడితే ప్రమాదంగా మారుతుందన్నారు. రాష్ట్రంపై ప్రస్తుతం మొత్తం రూ. 7.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు పూర్తి చేస్తామని భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా 16 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా అభద్దాలతో బడ్జెట్ ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని ప్రజలు భావించారని భట్టివిక్రమార్క అన్నారు. కానీ గత పాలకులు హామీలు అమలు చేయకపోవడం వల్ల అలాగే ఉండిపోవాల్సి వచ్చిందన్నారు.

# రేణుకా చౌదరి, అనిల్ యాదవ్‌లకు బీఫామ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

తెలంగాణ కాంగ్రెస్ నుంచి ఇద్దరు ప్రముఖులు రాజ్యాసభకు వెళుతున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి, సికింద్రాబాద్ %ఙజజ% అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఇవాళ %దీ%-ఫామ్ అందుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వీరిద్దరికీ లాంఛనంగా బీ-ఫామ్‌లు అందించారు. కాంగ్రెస్‌కు సరిపడా సంఖ్యాబలం ఉండటంతో, రేణుకాచౌదరి-అనిల్ కుమార్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారు అయినట్లే. పార్టీకి చాలాకాలంగా చేసిన సేవలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్‌గా ఉన్న గుర్తింపే రేణుకకు రాజ్యసభ అవకాశం రావడానికి కారణంగా తెలుస్తోంది. ఈసారి ఖమ్మం పార్లమెంట్‌కు పోటీ చేద్దామని రేణుకాచౌదరి అనుకున్నారు. అప్లికేషన్ కూడా పెట్టారు. జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న నేత, కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న రేణుక విషయంలో ఏం జరుగుతుంది అని అంతా ఆసక్తిగా చూస్తున్న వేళ.. ఆమెను పెద్దల సభకు పంపాలని పార్టీ నిర్ణయించింది. ఇక మరోనేత అనిల్ కుమార్ యాదవ్.. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు. ఎంతో కాలంగా అంజన్ కుటుంబానికి కాంగ్రెస్‌తో అనుబంధం ఉంది. యువనేతగా కాంగ్రెస్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు అనిల్. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అవకాశం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. యాదవ ఓటర్లను ఆకర్షించడమే టార్గెట్‌గా అనిల్‌కు రాజ్యసభ సీటు ఇచ్చింది కాంగ్రెస్ అధిష్టానం. ఇక రాజ్యసభకు రెండోస్సారి వెళుతున్నారు వద్దిరాజు రవిచంద్ర. పార్టీ అధినేత కేసీఆర్, రాజ్యసభ అభ్యర్థి అయిన వద్దిరాజుకు బీ-ఫామ్ అందించారు. బీ-ఫామ్ అందుకున్న వద్దిరాజు రవిచంద్రని- అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్, హరీష్‌రావు, కడియం శ్రీహరి తదితరులు అభినందించారు. వద్దిరాజు రవిచంద్ర ప్రముఖ వ్యాపారవేత్త. ఈ ఏడాది ఏప్రిల్ 9వ తేదీన రాజ్యసభ సభ్యుడిగా ఆయన పదవీ కాలం ముగియనుంది. వద్దిరాజు రవిచంద్రకు గాయత్రి రవిగా పిలుస్తారు. ఆయన తెలంగాణ గ్రానైట్ క్వారీ ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత. 2018లో కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టినా.. 2019లో %దీ=ూ%లో చేరారు. 2022లో రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రెండోసారి ఆయనకు ఎంపీగా కొనసాగే అవకాశం వచ్చింది.

## లోక్‌సభలో ముగిసిన సోనియా శకం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

గత పాతికేళ్లుగా లోక్‌సభలో అత్యంత క్రియాశీలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఇప్పుడు రాజ్యసభను ఎంచుకున్నారు. రాజీవ్ మరణానంతరం ఎనిమిదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ సంక్షోభంలో ఉన్న సమయంలో ఆమె కాంగ్రెస్ పగ్గాలు చేపట్టారు.. పార్టీని రెండుసార్లు అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించారు.. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా యూపీఏ ఛైర్‌పర్సన్‌గా రాజకీయాల్లో సోనియా గాంధీ ఎంతో హుందాగా వ్యవహరించారు. దాదాపు 25 ఏళ్ల పాటు వరుసగా లోక్‌సభ సభ్యురాలిగా పనిచేసిన ఆమె.. త్వరలో రాజ్యసభలో అడుగుపెట్టనున్న వేళ ప్రస్తుతం రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానం గురించి సర్వత్రా చర్చ మొదలైంది. ÷ూజస్థాన్ నుంచి ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి కాంగ్రెస్‌కు దక్కనుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఈ స్థానానికి ఎన్నిక జరుగుతోంది. ఈ స్థానం నుంచి సోనియా గాంధీ రాజ్యసభకు వెళుతున్నారు. బుధవారం నామినేషన్ వేశారు. నెహ్రూ కుటుంబంలో ఇందిరాగాంధీ తర్వాత రాజ్యసభకు వెళ్తున్న రెండో కుటుంబ సభ్యురాలిగా కూడా సోనియా గాంధీ నిలవబోతున్నారు. 15 రాష్ట్రాల్లోని 56 రాజ్యసభ సీట్లకు జరుగుతున్న ఈ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 27న జరగనుంది. మరోవైపు ఇప్పటివరకూ యూపీలోని రాయ్ బరేలీ సీటు నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచిన సోనియా ఈసారి రాజ్యసభను ఎంచుకోవడంతో ఆ స్థానంలో ఆమె కుమార్తె ప్రియాంక గాంధీ బరిలోకి దిగే అవకాశం ఉంది. సోనియా 1999లో తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేఠీ, కర్ణాటకలోని బళ్లారి లోక్‌సభ స్థానాల నుంచి ఏకకాలంలో పోటీ చేసి రెండింటా గెలుపొందారు. అమేఠీ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2004 ఎన్నికల్లో పార్టీ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీకి మారారు. అప్పటి నుంచి లోక్‌సభకు ఎన్నికవుతూ వచ్చారు. అమేఠీలో రాహుల్ గాంధీ ఓటమి చవిచూసినా.. సోనియా మాత్రం తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో యూపీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావడంలో సోనియా గాంధీ కీలక భూమిక పోషించారు. ఆ సమయంలో ప్రధాని పదవిని చేపట్టేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. విపక్షాలకు ఆయుధం (ఇటలీ పౌరురాలు) కాకూడదన్న ఉద్దేశంతో పార్టీ వ్యవహారాలకే పరిమితమయ్యారు. ÷ూంధీ కుటుంబం నుంచి వారసులుగా రాహుల్ గాంధీ మాత్రమే ప్రస్తుతం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు. 2019 ఎన్నికల్లో అమేఠీ నుంచి ఓటమి చవిచూసిన రాహుల్.. ప్రస్తుతం కేరళలోని వయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోవైపు పార్టీ పదవుల్లో కొనసాగుతున్నప్పటికీ. ప్రియాంక గాంధీ మాత్రం ఇప్పటివరకు ఎన్నికల బరిలో నిలవలేదు. ఆమె రాజకీయ రంగ ప్రవేశంపై ఎప్పటికప్పుడు ప్రచారం జరిగినా.. అవేవీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు సోనియా గాంధీ రాజ్యసభకు వెళుతున్న వేళ.. ప్రియాంక గాంధీ పొలిటికల్ ఎంట్రీపై ఊహాగానాలు జోరందుకున్నాయి. రాయ్‌బరేలీ నుంచి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వెలువడుతు న్నాయి. మరోవైపు వయోభారం, అనారోగ్య కారణాల రీత్యా సోనియాగాంధీ లోక్‌సభ సీటును వదులుకుంటున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక పోటీ విషయంలో కాంగ్రెస్ పార్టీ త్వరలో నిర్ణయం ప్రకటించనుంది.

## తెనాలిలో వివాహిత హత్య..

**అమరావతి, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

గుంటూరు జిల్లాలో వివాహితను దారుణంగ హత్య చేశారు. గుంటూరు జిల్లా తెనాలి గంగానమ్మపేటలోని స్థానిక భవనం వారి వీధిలో నివాసముంటున్న రామిశెట్టి అలేఖ్య(35)ను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారు. గొంతు కోసి చంపినట్లుగా పోలీసులు గుర్తించారు. గురువారం ఉదయం తన గదిలో రక్తపు మడుగులో పడిఉన్న అలేఖ్యను ఆమె భర్త రమేశ్ గుర్తించారు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు ఘటనా స్థలనికి చేరుకుని వివరాలు సేకరించారు.మృతరాలి భర్త రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్నేళ్లుగా ఆయన భార్యను శ్రీనివాస్ అనే వ్యక్తి వేధిస్తున్నాడని తెలిపారు. అతనిపై కేసు కూడా పెట్టామని చెప్పుడు. ఆమెపై హత్యాయత్నం చేశాడని.. కుటుంబాన్ని చంపుతామని పలుమార్లు బెదిరించాడని తెలిపారు. అతడిపై పెట్టిన కేసులో శిక్ష పడే అవకాశం ఉండటంతోనే ఇంతటి ఘాతుకానికి పాల్పడ్డాడని రమేశ్ పోలీసులకు వివరించాడు. సీఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున పదునైన ఆయుధంతో గొంతు కోయడంతోనే తీవ్ర గాయమై అలేఖ్య చనిపోయినట్లు తెలిపారు. హత్య జరిగిన విధానం చూస్తే తెలిసిన వ్యక్తులే ఇలా చేసినట్లు తెలుస్తోందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని చెప్పారు.

## వెనక్కి తగ్గని రైతులు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ ఛలో ఢిల్లీ పేరుతో ఆందోళన చేపట్టిన రైతులు వెనక్కి తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రంలో మూడో విడత రైతులతో చర్చలు జరుపనుంది. చండీగఢ్‌లో సాయంత్రం ఐదు గంటలకు రైతు సంఘాల నేతలతో కేంద్రమంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద రాయ్ చర్చలు జరుపనున్నారు. మరోవైపు.. కొందరు రైతులు పంజాబ్‌లో రైల్ రోకో చేపట్టారు. పట్టాలపై కూర్చుని రైళ్లను దిగ్బంధించారు. దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా రైతులు మూడు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్, హర్యానా సరిహద్దులోని శంభు వద్ద వేల మంది మోహరించారు. పంజాబ్‌లోని పలు ప్రాంతాల నుంచి అక్కడికి రైతులు భారీగా చేరుకుంటున్నారు. జాతీయ రహదారి అంతా ట్రాక్టర్లతో నిండిపోయింది. హర్యానాలోని జింద్ జిల్లా దాతా సింగ్‌వాలా ఖనౌరీ సరిహద్దు వద్ద కూడా రైతులు భారీగా మోహరించి ఉన్నారు. రెండు చోట్లా బారికేడ్లను, ముళ్ల కంచెలను ఏర్పాటు చేశారు. పంజాబ్, హర్యానా సరిహద్దులతో పాటు ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీగా బలగాలను మోహరించారు. డ్రోన్లతో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. రైతుల నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. హర్యానా నుంచి నగరంలోకి ప్రవేశించే మార్గంలో పెద్ద ఎత్తున సిమెంటు బారికేడ్లను ఏర్పాటు చేశారు. కొన్ని మార్గాల్లో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. 144 సెక్షన్ అమలుతోపాటు రోడ్లపై పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో విపరీతంగా పెరిగిన రద్దీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంతో బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. తెలంగాణలో గతంలో రోజూ 11 లక్షల మంది బస్సుల్లో ప్రయాణించేవారు. ప్రస్తుతం ఈ సంఖ్య దాదాపు రెండింతలైంది. 18-20 లక్షల మంది రోజు తెలంగాణలోని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో రద్దీ చాలా ఎక్కువగా ఉంటోంది. ఆసమయంలో ఉద్యోగుల, విద్యార్థులు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. సోమ, బుధవారం మరింత రద్దీ ఉంటోందని గణాంకలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లుంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి అవకాశం ఉండటంలేదు.ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. బస్సుల్లోని కొన్ని సీట్లు తొలగించాలని భావిస్తోంది. దీంతో మరింత మంది ప్రయాణం చేసే అవకాశం ఉంటుందని యోచిస్తోంది. బస్సు మధ్యలో ఉన్న ఆరు సీట్లు తొలగించి మెట్రో రైలు మాదిరి సీటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. అప్పుడు నిలబడి కూడా ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని యోచిస్తున్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా కొన్ని రూట్స్‌లో బస్సుల సీటింగ్ మార్చింది. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లున్నాయి. 63 మంది ప్రయాణిస్తే 100 శాతం ఆక్యుపెన్సీ వచ్చేది. మహాలక్ష్మి అమలు తర్వాత మహిళా ప్రయాణికులు బాగా పెరిగారు. కండక్టర్ టికెట్లు జారీ చేయడం కూడా కష్టంగా ఉంది. ఈ సమస్యలకు పరిష్కారం సీటింగ్ వ్యవస్థను మార్చడమేనని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. ఆరు సీట్లు తొలగిస్తే.. బస్సుకు ఇరువైపులా మెట్రో మాదిరి 5 సీట్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఇలా 10 సీట్లు ఏర్పాటు చేస్తే గతంతో పోలిస్తే రెండు సీట్లు తగ్గుతాయన్నారు. రద్దీ ఎక్కువున్న మార్గాల్లో కొన్ని బస్సులకు సీటింగ్ వ్యవస్థ మార్చామని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు చెప్పారు.

## ప్రేమ పోరాటాలు ఇంకెన్నాళ్లు?



ఆర్థిక సంస్కరణల అనంతరం ప్రపంచం ఒక గ్రామంగా మారింది. ఫలితంగా భారతీయ సమాజం అనేక మార్పులను స్వీకరించింది. కానీ ఒక్క ప్రేమికుల విషయంలోనే మన సమాజ నైజం మారలేదు. దీనికి కారణం పాతుకుపోయిన కుల వ్యవస్థ. ఇది కేవలం మన దేశంలో మాత్రమే ఉంది. ఏ కులంలో పుట్టినవాడు ఆ కులంలోనే వివాహం చేసుకోవాలి. ఈ దుర్మార్గం ఒక్క మన దేశంలోనే ఉంది. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అని తేడా లేకుండా మనుస్మృతి మానసిక చట్టాలను అమలు చేస్తున్నారు. దీంతో కులం భారతదేశంలో క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన జబ్బుగా మారింది. కులం కట్టుబాట్లను తొలగించడానికి దేశంలో అనేక ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించబడ్డాయి. కుల నిర్మూలన జరగాలని కలలుకన్న వారి ఆశయాలు నేటికీ నెరవేరలేదు. జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కమ్యూనిస్టులు, నాస్తికవాదులు?కుల నిర్మూలనకు అనేక త్యాగాలు చేశారు. కుల వ్యవస్థ కొనసాగింపు వివాహ వ్యవస్థలోనే దాగి ఉందని గ్రహించారు. కుల నిర్మూలన జరగాలని భారత రాజ్యాంగం నిర్దేశిరచుకున్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు ఓ మెట్టులాగా ఉంటాయని భావించింది. కులాంతర వివాహాలను చేసుకున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొన్ని పారితోషకాలు కూడా ఇస్తున్నది. అందుకే ఆ రోజుల్లోనే జ్యోతిబా పూలే పూజారి లేని అభ్యుదయ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా జరిపించారు. వారి అడుగుజాడల్లో నేటి పౌర సమాజం అభ్యుదయ వివాహాలను ప్రోత్సహించే సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉంది. వివాహానికి 21 ఏళ్లు నిండిన యువకుడు, 18 ఏళ్లు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా వుండే హక్కును రాజ్యాంగం కల్పించింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు. ఆస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి. మ్లలె పువ్వు లాంటి మనసు, కష్టసుఖాల్లో ఒకరికొకరు కంటికి రెప్పలా కాపాడుకోగలరా అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవిత కాలం కలిసి ఉండడానికి జీవనోపాధి తప్పనిసరి. రెండు మనసులు కలిసి మానసిక ఐక్యత సాధించిన వ్యక్తులు కేవలం కులం కారణంగా దూరం కాకూడదు. పరస్పరం చర్చించుకుని వాటిపై అంగీకారం కుదిరితే ఆదర్శ వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండకూడదు. ఏ అర్హతలు లేకపోయినా పర్వాలేదు కానీ, మా కులం వాడైతే చాలు. అది బాల్యవివాహమైనా లక్షల రూపాయల కట్నాలు పోసైనా, మా కులం వాడికే ఇచ్చి వివాహం చేస్తాను. మా కులం కానీవాడిని ప్రేమిస్తే ఊరుకోం, అవసరమైతే కన్నబిడ్డనైనా కడతేరుస్తాం అనే వారున్న సమాజమిది. తమ కూతురు తక్కువ కులం వాడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నదని, తన అల్లుడిని సుపారీ ఇచ్చి నరికి చంపుతున్నటువంటి ఉదంతాలను కళ్లారా చూస్తున్నాం. ప్రేమికులపై ఎందుకింత కుల, మత విద్వేషాలు? నేడు దేశంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోయాయి. ఆధిపత్య కులరక్కసి విషపు నాగులాగా బసలు కొడుతున్నప్పుడు కుల దురహంకార హత్యలు పెచ్చరిల్లుతున్నాయి. సమాజాభివృద్ధిని కాంక్షించే సామాజిక ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు అభ్యుదయ వివాహాలకు అండగా నిలుస్తున్నప్పటికీ మెజారిటీ సమాజం మనువాద కుల సంస్కృతి అడ్డుగోడల్ని ఛేదించలేకపోతున్నది. ఇది మారాల్సిన అవసరం ఉన్నది. రాజకీయ పార్టీలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ప్రేమించుకున్న వారిని చేరదీసి ఆదర్శ వివాహాలను జరిపించాలి. కుల, మతాంతర పెళ్లిళ్లను ప్రోత్సహించడం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి. కుల దురహంకారుల పంచన చేరి ప్రేమికులను దూరం చేయరాదు. కుల దురహంకార హత్యలు, దాడుల తర్వాత ప్రేమికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీస్ స్టేషన్లకు వెళ్లి తమకు రక్షణ కల్పించాలని దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. వారికి రక్షణ కల్పించాలి. వారి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యతనివ్వాలి. ఇంటి స్థలం ఇచ్చి ఇల్లునిర్మించి ఇవ్వాలి. వారి పిల్లల చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అనేక జీవోలు ఉన్నప్పటికీ అవేవీ అమలుకు నోచుకోవటం లేదు. రాజస్థాన్ ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం చేస్తూ అసెంబ్లీ తీర్మానించింది. మన తెలుగు రాష్ట్రాలలోనూ అసెంబ్లీ చట్టం చేయాలి. పోలీసు వైఖరిలో కూడా తీవ్రమైన మార్పులు రావాల్సి ఉంది. కేవలం వయసు మాత్రమే గీటురాయిగా పరిగణించి అలాంటి వివాహాలను పోలీస్ స్టేషన్‌లోనే జరిపించి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలి. దాడులకు, దౌర్జన్యాలకు చోటు లేకుండా కుల దురహంకార హత్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజ అభ్యుదయం కాంక్షించే అన్ని రాజకీయ పార్టీలు వారి పార్టీలో ప్రతి ఏటా ఎన్ని కులాంతర వివాహాలు జరిపించారో శ్వేతపత్రం విడుదల చేయాలి. అభ్యుదయ వివాహాలు మన దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తాయి. కులరహిత భారత్‌గా రూపుదిద్దుకోవటానికి మొట్టమొదటి మెట్టుగా ఉంటాయి. కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, పౌర సమాజంపైనా ఉంది.

## తమిళనాడులో బీజేపీ కార్యకర్త దారుణహత్య

**మధురై, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

తమిళనాడులో బీజేపీ కార్యకర్త దారుణహత్యకు గురయ్యాడు. మధురైలో బీజేపీ ఓబీసీ విభాగం నేత గురువారం ఉదయం గుర్తుతెలియని దుండగులు కత్తితో పొడిచి హత్య చేశారు. హత్యకు గురైన వ్యక్తిని శక్తివేల్‌గా గుర్తించారు. బీజేపీ ఓబీసీ విభాగం జిల్లా కార్యదర్శిగా ఉన్న ఈయన గురువారం ఉదయం ఫైనాన్సింగ్ పనిలో నిమగ్రమై ఉండగా.. సాంగు నగర్‌లోని గోదాం వద్దకి వెళ్తున్న క్రమంలో దాడి జరిగింది. శక్తివేల్ వల్లనాథపురంలోని తన ఇంటి నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఉదయం 6 గంటలకు ఈ దారుణం జరిగింది.

# రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అపూర్వ స్వాగతం











**కర్నూలు, ఫిబ్రవరి 15(శ్రీచక్ర) :**


కర్నూలు - కోడుమూరు రోడ్డు మార్గంలో ఉన్న కింగ్ ప్యాలస్ గ్రాండ్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు ఉదయం 11.26 గంటలకు ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న హెలిప్యాడ్ కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,ఎమ్మెల్సీలు రామ సుబ్బారెడ్డి, మధుసూధన్, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ మేయర్ బి.వై.రామయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి, కర్నూలు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, నంద్యాల జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, డిసిఎమ్ఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, డెప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, కార్పొరేటర్ శ్వేత రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు. అనంతరం 11.38 గంటలకు హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గాన వివాహ వేదిక వద్దకు బయలుదేరారు.

**ముఖ్యమంత్రి వర్యులు వైఎస్.జగన్ కి ఆత్మీయ వీడ్కోలు**

ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనవని వివాహానికి వేడుకకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి కళ్యాణవేదిక సమీపంలోని హెలిప్యాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు మ.12:20గం.లకు చేరుకున్నారు. అనంతరం ఓర్వకల్లు ఎయిర్ పోర్టు నుండి ప్రత్యేక విమానంలో మ.12:30 గంటలకు గన్నవరంకు బయలదేరి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు రేంజ్ డీఐజీ సిహెచ్.విజయరావు, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, నంద్యాల మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ దేశం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడి వివాహానికి హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్

- **నూతన వధూవరులు పవన్ కళ్యాణ్ రెడ్డి, కీర్తనరెడ్డిలను ఆశీర్వదించిన ముఖ్య మంత్రివర్యులు**



**కర్నూలు, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహం గురువారం కర్నూలు - కోడుమూరు రోడ్డు మార్గంలో ఉన్న కింగ్ ప్యాలస్ గ్రాండ్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం ఉదయం గన్నవరం ఎయిర్ పోర్టు నుండి నుండి బయలుదేరి ఉదయం 11.26 గంటలకు ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్నారు. అనంతరం 11.38 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 11.44 గంటలకు కింగ్ ప్యాలస్ గ్రాండ్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ కి చేరుకొని 11.47 గంటలకు నూతన వధూవరులు పవన్ కళ్యాణ్ రెడ్డి, కీర్తనరెడ్డిలను ఆశీర్వదించారు. అనంతరం వేదిక మీద ఉన్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్న కేశవ రెడ్డి, కుమారుడు జగన్మోహన్ రెడ్డి, వధూ వరులు, వారి కుటుంబ సభ్యులను పేరు పేరున పలకరించి వారితో గ్రూప్ ఫోటో దిగారు.. వివాహ వేడుకల అనంతరం ముఖ్యమంత్రి వర్యులు మధ్యాహ్నం 12.07 గంటలకు హెలిప్యాడ్ చేరుకొని 12.09 గంటలకు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కు బయలుదేరి వెళ్ళారు.. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహ వేడుకలకు పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరయ్యారు. ఎమ్మెల్యే ఎమ్మిగనూరు చెన్నకేశవరెడ్డి మనవడి వివాహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ , కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, మధుసూధన్, కర్నూల్ మున్సిపల్ మేయర్ బి వై రామయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ,నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి, కర్నూలు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, నంద్యాల జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, డిసిఎమ్ఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, డెప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, మాజీ పార్లమెంట్ సభ్యులు బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

- **అఖిల పక్షం డిమాండ్**

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**



దేశవ్యాప్త కార్మికుల సమ్మె రేపు అనగా శుక్రవారం జరుగుతుందని, ఇందులో భాగంగా గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని గురువారం పెద్దకడబూరులోని ఏపీయుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ వద్ద అఖిల పక్ష సమావేశం జరిగింది. ఇందులో సీపీఎం, సీపీఐ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలతోపాటు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, టీడీపీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ నేతలు దశరథ రాముడు, తలారి అంజీ, మీ సేవ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కురువ గుడిసె నరశింహులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనందరాజు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దామని పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిద్దామని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు పిలుపునిచ్చారని, ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం అఖిల పక్షం నేతలు గ్రామ పురవీధుల గుండా దుకాణాలను మూసి వేయాలని, విద్యా సంస్థలను బంద్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మబ్బు అంజినయ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్లో టి.జి భరత్ భరోసా యాత్రం ప్రారంభం

- **తాను గెలిచి ప్రజల ఇబ్బందులు తీరుస్తానన్న టి.జి భరత్**

**కర్నూలు, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**



పదేళ్లుగా సమస్యలు ఎదుర్కొంటున్న కర్నూలు ప్రజలకు అండగా ఉండేందుకు భరోసా యాత్ర ప్రారంభించినట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని పెద్దమార్కెట్ వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆయన సైకిల్ యాత్ర ప్రారంభించారు. అనంతరం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ నగర వీధుల్లో సైకిల్ తొక్కారు. అనంతరం సంస్కృతం పాఠశాల వద్ద టి.జి వెంకటేష్ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ పదేళ్లుగా కర్నూల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రజలకు సరైన పాలన అందక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని పేర్కొన్నారు. అందుకే ప్రజలకు తాను అండగా ఉంటానని చెబుతూ సైకిల్ యాత్ర చేపట్టినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నట్లు చెప్పారు.

**కర్నూలులో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాం..**

కర్నూల్ ప్రజల కోసం తమ టిజివి సంస్థల ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని టి.జి భరత్ తెలిపారు. ప్రజలకు శుద్ధమైన నీరు అందించాలన్న ఉద్దేశంతో టి.జి వెంకటేష్ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటుచేశామని చెప్పారు. అయితే ఈ ఐదేళ్లలో కరెంటు, నీళ్లు అందించడంలో తమకు పాలకులు, అధికారుల నుండి సరైన సహకారం అందలేదన్నారు. అందుకే పలు చోట్ల ఉచిత వాటర్ ప్లాంట్ల నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజలకు అందించే మినరల్ వాటర్ ప్లాంట్ల విషయంలో సైతం సమస్యలు సృష్టించడం జరిగిందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలు గుర్తించాలని టి.జి భరత్ కోరారు. తాను అధికారంలోకి రాగానే ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

**భరోసా యాత్ర సాగిందిలా..**

సంస్కృతం పాఠశాల నుండి అంబేద్కర్ సర్కిల్ చేరుకొని అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి విక్టరీ టాకీస్, గడియారం ఆసుపత్రి, చిన్న అమ్మవారి శాల, మాసుం బాష దర్గా, లాల్ మసీద్, దర్వేష్ ఖాద్రీ దర్గా, బాపూజీ నగర్ రామాలయం, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్ సెంటర్ నుండి మౌర్య ఇన్ చేరుకుంది. యాత్రలో భాగంగా టి.జి.వి సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వద్ద ఆగి చూపిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన ఇంచార్జి అర్షద్, జనసేన రాయలసీమ ఎలక్షన్ కన్వీనర్ పవన్, టిడిపి సీనియర్ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల ధ్వంజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ సీతారాముల దేవాలయం వద్ద ద్వజస్థంభము మరియు నవగ్రహ దంపతుల ప్రతిష్టాపన మహోత్సవం దాత గ్రామ సర్పంచ్ అంజినమ్మ, శివరాం దంపతుల ఆధ్వర్యంలో గురువారం వైభవంగా జరిగింది. గ్రామ పురోహితులు మరియు వేద పండితులు హెూమం నిర్వహించారు. శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య స్వామివారి ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. అలాగే శ్రీ సీతారాముల దేవాలయంలో వేద పండితులు వేద మంత్రాలు పఠిస్తుండంగా నవగ్రహ దంపతుల విగ్రహాల ప్రతిష్టాపన జరిగింది. ధ్వజ స్తంభం మరియు నవగ్రహ దంపతుల ప్రతిష్టాపన మహోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. శ్రీ సీతారాముల దేవాలయం నిర్మాణం, ధ్వజస్తంభం మరియు నవగ్రహ దంపతుల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాన్ని గ్రామ సర్పంచ్ అంజినమ్మ, శివరాం దంపతుల సొంత నిధులతో నిర్వహించారు. శ్రీ సీతారాముల ధ్వంజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి మంత్రాలయం టీడీపీ బీసీ నాయకులు మాధవరం రాఘవేంద్రరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి దీవెనలు బసలదొడ్డి గ్రామానికి మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు లంకారెడ్డి, కృష్ణ, మల్లేష్, కృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు గోపాల్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర కర్నూలు/కడప/రాజమండ్రి/నెల్లూరు

# జాలవాడిలో పోలింగ్ కేంద్రాలు తనిఖీ



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలంలోని జాల వాడి గ్రామ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సురేష్ బాబు గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో వసతులను గురించి వీఆర్వో శ్రీనివాసులను అడిగి తెలుసుకున్నారు. అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రతిభావంతులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సంజీవరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాచమల్లు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

- టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు



**పొద్దుటూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

రాచమల్లు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు తెలిపారు.గురువారం స్థానిక అన్న క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ముఖ్య నేతలు రాచమల్లు కు దూరమవుతున్నారని, ఆయనకు టికెట్ వస్తే ఓటమి తప్పదని, తమకు ఇవ్వాలని కోరుకోవడం గుర్తు లేదా అని ప్రశ్నించారు. వైసీపీ నుండి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, ఇర్ఫాన్ బాష, చిప్పగిరి ప్రసాద్ టికెట్ ఆశావాహుల్లో వున్నారని వివరించారు. ప్రొద్దుటూరు టిడిపి టికెట్ ఆశావాహులు ఎందరున్నా వారిలో ఎవరికి టికెట్ వచ్చినా తామంతా సమిష్టిగా పార్టీ గెలుపుకు కృషి చేస్తామని వివరించారు. ఈ క్రమంలోనే శనివారం స్థానిక రామేశ్వరం లోని మునిస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించి, రామలింగేశ్వర స్వామిని పూజించి తెలుగుదేశం పార్టీ తరఫున ప్రచారం ప్రారంభిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి టిడిపి ని చంద్రబాబు, లోకేష్ లను పదేపదే విమర్శిస్తున్నారని, తాము కేవలం క్రమశిక్షణ కలిగిన టిడిపి లో వుండటం వలనే విమర్శించే ముందు ఆలోచిస్తున్నామని స్పష్టం చేశారు త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానుందని, ఈ లోపే ప్రొద్దుటూరు లో రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇచ్చిన హామీలను బయటపెడతామన్నారు. టిడిపి హయాంలో వున్న టిడ్కో ఇళ్ళను కూలగొట్టారని, జగనన్న ఇళ్లు పూర్తిగా నిర్మించ లేదని, అక్కడ ఎవరూ కనీసం 7,8 కుటుంబాలు కూడా నివసించడం లేదని, నాణ్యత లేకుండా నిర్మించారని వివరించారు. ఈ లబ్ధిదారులకు టిడిపి హయాంలో న్యాయం చేస్తామని తెలిపారు. రానున్న ఎన్నికలలో టిడిపి గెలుపు ఖాయమన్నారు. వైసీపీ నుండి టిడిపిలో భారీ చేరికలు వున్నాయన్నారు. వైసీపీ మనుగడ కష్టమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పలువురు బాధితులకు ఆర్థిక సహాయం అందించిన కాకర్ల

**ఉదయగిరి/వరికుంటపాడు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :**






వరికుంటపాడు మండలంలోని గువ్వాడి గ్రామమునకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తోడెందల నాగేంద్ర కాలు తుంటు భాగం విరిగి బాధపడుతూ, వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక సమస్యతో ఇబ్బంది పడుతున్నటువంటి విష యమును స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిట బుల్ ట్రస్ట్ అధినేత, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకు వెళ్లారు.వెంటనే స్పందించిన ఆయన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, ట్రస్టు సభ్యులు ద్వారా తక్షణ ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మైనంపాటి కొండయ్య, బూత్ ఇంఛార్జి మైనంపాటి మాల్యాద్రి, తిపిరిబోయిన రాములు, వెంకటరత్నం, ట్రస్టు సభ్యులు కిరణ్, జల్సా యాదవ్, హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వింజమూరు మండలం లోని బొమ్మరాజుచెరువు గ్రామంలో గల కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్దకు వింజమూరు మండలంలోని ఎర్రబెల్లిపాలెం నకు చెందిన నరాల ప్రసాద్ హార్ట్ ప్రాబ్లం తో బాధపడుతూ, వైద్య ఖర్చుల నిమిత్తం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ ను సహాయం కోరగా, వెంటనే స్పందించిన ఆయన ధైర్యం చెప్పి, తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం నేతలు మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదవాడికి ఏ ఆపద వచ్చిన నేనున్నాను టూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముందుకు వచ్చి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నారని నిజంగా నియోజకవర్గంలో ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆర్థిక సహాయం చేయడమే కాకుండా సంజీవని ఆరోగ్య రథం ద్వారా వైద్యం అందించడం అన్నా క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం పెట్టడం, యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ తరగతులు అందించడం ద్వారా వివిధ కోర్సుల్లో ఉచితంగా నైపుణ్యత అందిస్తున్నారు అని అన్నారు.

# వైసిపి సైన్యంతో పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు






**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

వైసీపీ సైన్యంతో పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి.గురువారం ప్రొద్దుటూరు పట్టణంలోని రామేశ్వరం రామలింగేశ్వర స్వామి ఆలయంలో, భద్రావతి భావన్నారాయణ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఎంపీ అవినాష్ రెడ్డి, కడప జిల్లా వైసీపీ అధ్యక్షుడు, కడప మేయర్ సురేష్ బాబుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామేశ్వరం నుండి వన్ టౌన్ సర్కిల్ వరకు భారీ జనసందోహంతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా కడప మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ కడప ఎంపీగా పోటీ చేస్తున్న అవినాష్ రెడ్డి ని, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే గా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరములు పాలనలో అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. కేవలం బూటకపు హామీలు, పొత్తులు పెట్టుకోవడమే తప్పా చేసేదేమీ లేదన్నారు. ఆయన హయాంలో గుర్తుండిపోయేలా ఒక పథకం లేదన్నారు. అనంతరం వన్ టౌన్ సర్కిల్ లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తాను ప్రచారం ప్రారంభిస్తున్నామని పిలవడంతో స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మరో 60 రోజులలో జరగనున్న ఎన్నికల సందర్భంగా వైసీపీ శ్రేణులు ప్రజలకు తమ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి, సహాయం తదితర అంశాలను వివరించాలని సూచించారు. రైతు బిడ్డ అయిన తనను 3వ సారి ఎమ్మెల్యేగా గెలిచేలా చేసింది జగన్, ప్రొద్దుటూరు ప్రజలే అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సహాయంలో లేని టిడిపి వారు కేవలం టికెట్ కోసం తన పైన బురద జల్లే చర్యలు చేయడం అవివేకమన్నారు. టిడిపి టికెట్ ఎవరికి వచ్చినా మిగిలిన వారు సమిష్టిగా కృషి చేసి ధర్మ యుద్ధం చేయాలని తెలిపారు. ప్రజలు గుర్తించి తమ పార్టీ కి ప్రజా సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ లు పాతకోట బంగారు రెడ్డి, ఆయిల్ మిల్ ఖాజా, ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ రాజా రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా జెసిఎస్ కో-ఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, స్టేట్ డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు, మండల ప్రెసిడెంట్లు, సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# మా భూమిని ఆక్రమించుకొని బెదిరిస్తున్నారు

- ఆరు నెలల నుండి తాసిల్దార్ కార్యాలయం చుట్టూ



**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :**

వింజమూరు మండలం లోని ఊటుకూరు గ్రామానికి చెందిన గంజి బోయిన యమునరావు అనే పేద రైతు తాహాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తన తండ్రి పేరు మీద ఉన్న ఒక ఎకరా 98 సెంట్లు ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన మాదినేని శ్రీనివాసులు ఆక్రమించాడని తెలిపారు. 2006 లో తన తండ్రి చనిపోతే 2012లో అగ్రిమెంట్ చేసినట్టు తప్పుడు పత్రాలను సృష్టించారని పేర్కొన్నారు. నేను నిరుపేద రజక కుటుంబానికి చెందిన వ్యక్తిని తన భూమిని తనకి ఇప్పించాలంటూ తాహాసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులను వేడుకుంటున్నారు. తాసిల్దార్ కార్యాలయం చుట్టూ ఆరు నెలల నుండి తిరుగుతున్న ఇప్పటివరకు పట్టించుకోవడం లేదు భూమిని ఆక్రమించుకున్న అతను దుర్భాసులాడుతూ తిడుతున్నారు పోలీసులు కూడా పట్టించుకోవడం లేదు. తమభూమి తమకు ఇప్పించుకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు.

# ఉచ్చిష్ట చండాలని అవతారంలో అమ్మవారు



**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :**

వింజమూరు లోనే ప్రసన్నా రెడ్డి నగర్ లో వేంచేసియున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువై ఉన్న శ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ఆరవ రోజు అమ్మవారు ఉచ్చిష్టచండాలని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఉదయాన్నే అమ్మవారికి అభిషేకములు హోమములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు ఆమె ముఖ్యసాధకురాలు కావున ఆమెను సాధన తోనే ఆమె కరుణకు పాత్రులు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాయి స్వామి ఇతర భక్తులు తదితరులు ఉన్నారు.

# కలిగిరమ్మ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

- యువత భవిష్యత్తే నా లక్ష్యం
- స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని సాధిస్తా
- చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- కలిగిరి పట్టణంలోని పాతూరు వాసుల ఆత్మీయతను ఎన్నటికీ మరువలేను
- నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు



**ఉదయగిరి/కలిగిరి, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :**

కలిగిరి మండలంలో ప్రధాన పట్టణ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు ప్రజా దీవెన యాత్ర ప్రారంభించారు.యువత భవిష్యత్తు లక్ష్యంగా పనిచేస్తానని మాజీ శాసనసభ్యులు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. ముందుగా గురువారం నాడు కలిగిరి పట్టణంలోని కొలత కలిగిరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పాతుర వాసుల ఆప్యాయతలు నడుమ యాత్ర సాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జనసేన కార్యకర్తలు చూపుతున్న అభిమానం మరువలేనన్నారు. టిడిపి హయాంలో కలిగిరిలో సిసి రోడ్లు వేసి ఎంతో అభివృద్ధి చేశామన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే యువత భవిష్యత్తే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నియోజకవర్గానికి సాధిస్తానన్నారు. గతంలోనే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రానికి ప్రతిపాదనలకు పంపాను అన్నారు. నియోజకవర్గాన్ని టిడిపి హయంలో 3600 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానన్నారు. వైసిపి పాలనలో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంటింటికి తిరిగి టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో ను వివరించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి బొల్లినేని రామారావు, క్లస్టర్ ఇన్చార్జిలు చంద్రమౌళి, మాధవ, మండల పార్టీ యువత అధ్యక్షుడు నిసంకర సురేష్, యూనిట్ ఇన్చార్జి ఊస మాల్యాద్రి, పార్లమెంటు కార్యదర్శి పివి సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ వెంకట్రావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బండారు లక్ష్మీనారాయణ, ఒబయ్య, అంకిరెడ్డి బండారు మల్లికార్జున, కొండలరావు, స్వర్ణ కొండయ్య మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శబరి వంతెనపై ఉన్న గుంతలను పూడ్చిన చింతూరు యువత






- శ్రీచక్ర వార్త పై స్పందించిన యువత

**చింతూరు,ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా చింతూరు యువత ఓ మంచి పనిని గురువారం చేసారు. శ్రీచక్ర పేపర్‌లో వచ్చిన "ఇదేం ఖర్మ" కథనానికి యువత స్పందించారు. శబరి వంతెన పై ఉన్న గుంతలను తాత్కాలికంగా పూడ్చడం జరిగింది.చింతూరు యువకులు గణేష్, ప్రదీప్ కుమార్, రియాజ్, దుర్గ లు మండల కేంద్రం చింతూరులోని శబరినది వంతెన పై ఉన్న గుంతలలో ఇసుక వేసి తాత్కాలికంగా నింపడం జరిగింది.అలాగే గుంతలు ఉన్న ప్రదేశం వద్ద వాహనదారులకు కనబడే విధంగా తాటేకులు నిలబెట్టి తాడులతో కట్టడం జరిగింది.ఈ వంతెన పై నిత్యం వందల సంఖ్యలో చిన్న,పెద్ద వాహనాలు తిరుగుతుంటాయని,వాహనాలు వేగంగా వచ్చే సమయంలో ఈ గుంతలో వాహనాలు పడితే ప్రమాదాలు జరుగుతాయని భావించి ఈ విధంగా యువత తమకు చేతనైన చేయూత అందించడం జరిగింది అన్నారు.సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి ఈ గుంతలకు శాశ్వత పరిష్కారం చూపాలి అని వాహనదారులు కోరుతున్నారు. యువత స్పందించిన తీరును చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.


శ్రీచక్ర

15 Feb 2024 - Page 5

ఇదేం ఖర్మ..

- శబరినది వంతెన,ప్రధాన రహదారులు గుంతలమయం
- పట్టించుకోని అధికారయంత్రాంగం
- చింతూరు డివిజన్‌లో ఆర్అండ్‌బి శాఖ అధికారులు ఉన్నారా? లేరా?

చింతూరు, ఫిబ్రవరి 14 (శ్రీచక్ర) :

మండల కేంద్రం చింతూరు లోని శబరినది వంతెన పై ఉన్న గుంతలు,ప్రధాన రహదారుల పై ఉన్న గుంతలను చూసి వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు.ఈ రహదారుల పై ప్రయాణించి ప్రాణాలు పోగొట్టుకోవడం, గాయాలు పాలవడం పై వాహనదారులు అధికారుల అలసత్వం పై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.రహదారుల దుస్థితిని చూసి వాహనదారులు ఇదేం ఖర్మ రా బాబు అంటూ నిట్టూర్చుతున్నారు.చింతూరు శబరినది పై నిత్యం వందలాది చిన్న,పెద్ద వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి.బ్రిడ్జి పై ఏర్పడి ఉన్న గుంతలను చూసి వాహనదారులు అవాక్కవుతున్నారు.బ్రిడ్జి పై ఇంత పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తుండడం పై వాహనదారులు,ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ఈ గుంతలను చూసి అధికారుల తీరు పట్ల సిగ్గు సిగ్గు అంటూ ప్రయాణికులు నెత్తినోరు కొట్టుకుంటున్నారు.ఈ గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్న అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడం భావ్యం కాదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అలాగే ప్రధాన రహదారులు సైతం అక్కడక్కడ గుంతలమయం కావడంపై ప్రయాణికులు,వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.ఈ ప్రధాన రహదారుల గుండా ప్రయాణించేటప్పుడు ఏ సమయంలో ఎటువంటి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా శబరివంతెన పై గుంతలు, ప్రధాన రహదారుల పై గుంతలు ఈ విధంగా ఉంటే గ్రామాల్లోని రహదారుల దుస్థితి ఎంత అధ్వానంగా ఉంటుందో అర్థమయ్యే ఉంటుంది.అసలు చింతూరు డివిజన్‌లో ఆర్ అండ్ బి శాఖ కు చెందిన అధికారులు ఉన్నారా? లేరా? అని ప్రయాణికులు,వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.రహదారుల దుస్థితి ఈ విధంగా ఉంటే ఉన్నతాధికారులు సంబంధింత శాఖ అధికారుల పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వాహదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా శబరి వంతెన పై ఉన్న గుంతలను,ప్రధాన రహదారుల పై ఉన్న గుంతలను తక్షణమే మరమ్మత్తులు చేయాలని వాహనదారులు,ప్రయాణికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## దేవదాయ శాఖలో విప్లవాత్మక మార్పులు : మంత్రి కొట్టు

- ఒకేసారి 20 కొత్త డిసి పోస్టులు మంజూరు రికార్డ్
- భారీ గజమాలలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞత చాటిన ప్రమోటెడ్ డీసీలు, ఏసీలు
- అంతా దైవ సంకల్పం, సీఎం జగన్ ప్రోత్సాహం: మంత్రి కొట్టు



**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఆ శాఖకు చెందిన పలువురు సీనియర్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఒప్పించి ఆయన అంగీకారంతో ఒకేసారి 20 డిప్యూటీ కమిషనర్ పోస్టులు కొత్తవి మంజూరు చేయించి అరుదైన రికార్డు నెలకొల్పారని వారు కొనియాడారు. ఇటీవల దేవదాయ ధర్మాదాయ శాఖలో డిప్యూటీ కమిషనర్లుగా, అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతులు పొందిన వారు గురువారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో మంత్రి కొట్టు సత్యనారాయణ ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రిని వారంతా ఘనంగా సన్మానించారు. భారీ గజమాలలతో, శాలువాలతో సత్కరించారు. ఆయా దేవస్థానాలు నుంచి తీసుకువచ్చిన స్వామి వార్లు, అమ్మవార్ల ప్రతిమలు, చిత్రపటాలను, ప్రసాదాలు అందజేశారు. వివిధ ఆలయాల నుంచి వచ్చిన వేద పండితులు, అర్చక స్వాములు వేద పఠనం, మంత్రోచ్ఛరణలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవదాయ శాఖ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మంత్రి కొట్టు సత్యనారాయణ అనతి కాలంలోనే అనేకమైన సంస్కరణలు, విప్లవాత్మకమైన మార్పులతో శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ గా పదోన్నతి పొందిన మోపిదేవి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి నల్లం చక్రధరరావు, డిప్యూటీ కమిషనర్ శోభారాణి, అన్నవరం దేవస్థానం జేఈవో విశ్వనాథరాజు, బాపట్ల అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, గుంటూరు డిప్యూటీ కమిషనర్ మహేష్ రెడ్డి, ఇంకా పలువురు పదోన్నతి పొందిన డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో మోటార్ సైకిల్ దొంగలు అరెస్టు

- 3.5 లక్షల విలువైన 17 మోటార్ సైకిళ్ళు స్వాధీనం
- డిఎస్పీ రామకృష్ణ వెల్లడి



**రామచంద్రపురం, ఫిబ్రవరి15(శ్రీచక్ర) :**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ ,కాకినాడ జిల్లాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం లో మోటార్ సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడిన నలుగురు దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు మూడు లక్షల 45 వేలరూపాయలు విలువైన 17మోటార్ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు రామచంద్రపురం డిఎస్పీ బి.రామకృష్ణ వెల్లడించారు. ఈమేరకు గురువారం ఆయన రామచంద్రపురంలో పోలీస్టేషన్ నందు విలేకరుల సమావేశం ఎర్పటు చేసి ఈవిషయాన్ని తెలియజేసారు.ఈసందర్భంగా డిఎస్పీ రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల ఎనిమిదవ తేదీన రామచంద్రపురం పట్టణంలో జరిగిన మోటారు సైకిల్ దొంగతనం పై కేసు నమోదు చేసామని అలాగే వరుస దొంగతనాలపై నిఘా ఉంచామన్నారు.దీంతోఈరోజు రాబడిన సమాచారం పై రామచంద్రపురంలో హెచ్పిగ్యాస్ గొడామ్ ఏదునుగా, ద్రాక్షారామం పోవు రోడ్డు వద్ద వాహనాలను తనిఖీలు చేస్తుండగా నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 17 మోటార్ సైకిళ్ళలను స్వాదీనం చేసుకుని అరెస్టు చేసామన్నారు వీటి విలువ సుమారు 3 లక్షల, 45 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. కాగా రామచంద్రపురం పరిసర ప్రాంతాలలో వరుస మోటార్ సైకిళ్ళు దొంగతనాల పై నిఘా ఉంచుతూ, కేసులను జిల్లా ఎస్పీ ఎస్ శ్రీదర్, ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ఎస్ .ఖాదర్ బాషా పర్యవేక్షణలో రామచంద్రపురం డిఎస్పీ బి. రామకృష్ణ ఆధ్వర్యంలో రామచంద్రపురం సి.ఐ పి రాజు, ఎస్సై కె. సురేష్ బాబు, హెడ్ కానిస్టేబుల్స్ కె వీరబాబు, ఎస్ ఇశ్వరి రావు, కానిస్టేబుల్స్ టీ సూరటాలు ఇ అనిల్ కుమారీ పోలయ్య కె. లోపరాజు లను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేయటం జరిగినదని, నలుగురు ముద్దాయిలలో సలాది ఉదయ్ సాయి సుధీర్ పై గతం లో 7 దొంగతనం కేసులు, పెమ్మిరెడ్డి బాల వెంకట్ బాల్ పై 23 అరా నాగబాబు పై దొంగతనం కేసులు అలాగే కొప్పిశెట్టి దిలీప్ పై నాటు సారా కేసు ఉన్నదని తెలిపారు. నలుగురు చెడు వ్యసనాలకు బానిసలై సులువుగా డబ్బులు సంపాదించాలని కోరికతో మోటార్ సైకిల్ లను దొంగలించి వాటిని అమ్ముకుని వచ్చిన సొమ్ములు అందరూ పంచుకుని వ్యాసనాలకు ఖర్చు చేయడం జరుగుతోందన్నారు.ఈనేపథ్యంలో మోటార్ సైకిల్ హ్యాండిల్ లను విరిగెట్టి వైర్లు కలిపి స్టార్ట్ చేసి దొంగిలిస్తున్నట్లు, వారి ఇచ్చిన సమాచారంలో రామచంద్రపురం పోలీస్టేషన్ పరిదిలో ఐదు, ద్రాక్షారామం, రాయవరం,సామర్లకోట, పోలీస్టేషన్ల పరిదిలో ఒక్కోక్కటి, మండపేట టౌన్,పామర్రు,అంగర పోలీస్టేషన్ల పరిదిలో రెండేసి చప్పున ,అదేవిధంగా యానాం లో మూడు మొత్తం 17మోటార్ వాహనాల దొంగిలించినట్లు తెలిపారు వీటిని వారి వద్ద నుండి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేసి నట్లు డిఎస్పీ రామ కృష్ణ తెలిపారు. కాగా ఈ జీసుల్లో ఆతిశాకశక్యంగా వ్యవహరించి కేసులు చేదించిన రామచంద్రపురం డిఎస్పీ బి .రామకృష్ణ ఆధ్వర్యంలో సీఐ దోరరాజు రామచంద్రపురం ఎస్సై కె .సురేష్ బాబు, హెడ్ కానిస్టేబుల్స్ వీరబాబు, ఎస్ ఈశ్వరరావు, కానిస్టేబుల్స్ , సూరబాబు, ఇ. అనిల్ కుమార్ పోలయ్య, కె .లోవరాజు లను జిల్లా ఎస్పీ ఎస్ శ్రీదర్, ఈసందర్భంగా అభినందించారు.



## ఉత్సాహంగా ఎమ్మెల్యే కొఠారు ప్రజా ఆశీర్వాద యాత్ర



**దెందులూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

అప్పనవీడులో పల్లె నిద్ర అనంతరం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ కొఠారు అబ్బయ్య చౌదరి ఏపూరు గ్రామం చేరుకొని మూడో విడత ప్రజా ఆశీర్వాద యాత్ర పదకొండవ రోజును ఘనంగా ప్రారంభమైంది. ఏపూరు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి ప్రజలు పెద్ద ఎత్తున జై జగన్, జై కొఠారు నినాదాలు చేస్తూ ఆడపడుచుల హారతులు, పూల వర్షాల మధ్య స్వాగతం పలికారు. గ్రామ వీధుల్లో విస్తృతంగా పర్యటిస్తూ, తమ రాక కోసం ఎదురుచూస్తున్న అవ్వాతాతలని, అక్క చెల్లెమ్మలను ఆత్మీయంగా పలకరిస్తూ, జగనన్న పథకాలు వస్తున్నాయా? ఇంకేమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకుంటూ ఎమ్మెల్యే ఆయన వెంట ప్రజలు ఉత్సాహంగా నడిచారు. మార్గంలో ఒక మహిళ ఎమ్మెల్యేని వారి ఇంటికి రావాలని ఆహ్వానించగా ఆమెతో పాటు వారి నివాసానికి చేరుకొని ఆమెకి ఉన్న సమస్యను తెలుసుకొని, సచివాలయ సిబ్బందికి వెంటనే పరిష్కరించవల్సిందిగా ఆదేశాలు జారీ చేసి, తిరిగి పాదయాత్రను కొనసాగించారు.అనంతరం మధ్యాహ్న భోజనానికి గాను పాదయాత్రకు విరామం ఇచ్చారు.

## కీరదోస జ్యూస్‌తో అధిక బరువుకు చెక్..!

ఇప్పటి రోజుల్లో దాదాపు అందరూ ఎదుర్కొంటున్న సమస్య పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు. శరీరంలో పేరుకుపోవడం వలన అనారోగ్య సమస్యలు మొదలవుతాయి.మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నబరువు తగ్గించుకోవాలన్నా మనం తీసుకునే ఆహారంలో మార్పు. ఎంతైనాఅవసరం.బరువు తగ్గించుకోవడం ప్రతి ఒక్కరికి అనివార్యంగా మారింది.చాలా మంది ఈ సమస్యతో బాధపడుతు న్నారు. అనేకమందిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీంతో గుండె సంబంధ వ్యాధులు హై బీపీ, డయాబెటిస్ వస్తున్నాయి. అలాంటివారు నిత్యం వ్యాయామం చేయాలి. దాంతోపాటు కింద చెప్పిన విధంగా రోజు తీసుకోవాలి. దీంతో అధిక బరువు బాణపొట్ట సమస్యలు రెండేటి నుంచి విముక్తి లభిస్తుంది. ఈ కీరదోస జ్యూస్ ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. కీర దోసకాయ తీసుకుని ముక్కలుగా కట్ చేయాలి. ఆ ముక్కల్లో ఒక నిమ్మకాయను పూర్తిగా రసం పిండాలి. ఒక టేబుల్ స్పూన్ అల్లం రసం, రెండు టేబుల్ స్పూన్ల అలోవెరా జ్యూస్, ఒక కప్పు నీటిలో ఆ మిశ్రమం వేయాలి. అనంతరం అన్నిటిని మిక్సీ పడితే జ్యూస్ తయారైనట్టే దీన్ని రోజు తాగడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. అవేంటంటే.. కీరదోస జ్యూస్ ను రోజు తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ పోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. బాన పొట్ట కరిగిపోతుంది. శరీరంలో ఉండే విష పదార్థాలు బయటికి వెళ్లిపోయి శరీరం శుభ్రంగా మారుతుంది. శరీరంలో అతిగా ఉండే నీరు తొలగిపోతుంది. సాధారణమైన కీరాలో సాధారణ గుణాలు ఉన్నాయి. కీరా లో శరీరానికి కావాల్సిన అనేక విటమిన్లు ఉన్నాయి. ఈ కీరాలో మెగ్నీషియం, సిలికాన్ తో పాటు ఇంకా అనేక పోషక పదార్థాలు ఉన్నాయి. ఈ పోషకాలు ఉండటం వల్ల శరీరం అనారోగ్యాల బారిన పడకుండా ఉంటుంది. మనకు రక్షణ కలుగుతుంది. ప్రతిరోజు కొన్ని కీర ముక్కల్ని తినడం వలన బరువు తగ్గుతారు. శరీరంలోని మలినాలు కూడా తొలగిపోతాయి

## దళిత మహిళకు అండగా అంబేద్కర్ యూత్ వారియర్స్



**కుక్కునూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం కివ్వక గ్రామంలో గత కొంతకాలం క్రితం అదే గ్రామానికి చెందిన "గూడా సుబ్బమ్మ" అనే దళిత మహిళ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.ఆమె మృతికి సంతాపం తెలుపుతూ గురువారం కివ్వాక గ్రామ అంబేద్కర్ యూత్ వారియర్స్ అందరూ వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి మీకు మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం అని భరోసా ఇవ్వడంతో పాటు అంబేద్కర్ యూత్ వారియర్స్ 25 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేశారు. ప్రతీ గ్రామంలో దళిత బిడ్డ ఎవరు చనిపోయిన కూడా వారికి "అంబేద్కర్ యూత్ వారియర్స్ తరుపున ఇటువంటి కార్యక్రమాలు చేపడతామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెవ్వాక అంబేద్కర్ యూత్ వారియర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## జోగన్నపాలెంలో దాతల సహకారంతో యోగా లింగేశ్వర స్వామి ఆలయ పున నిర్మాణం

**దెందులూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**



మండలం జోగన్నపాలెంలో యోగా లింగేశ్వర స్వామి ఆలయ పున నిర్మాణానికి సంబంధించి యాగశాల నిర్మాణానికి పందిరి రాటను బుధవారం వేసారు. సుమారు కోటి రూపాయల వ్యయంతో ఆలయాన్ని పున నిర్మాణ పనులు పూర్తి చేశారు. గ్రామానికి చెందిన ఆలూరి వీర నాగ గోవిందరావు 50 లక్షలు, కుందేటి రాము 30 లక్షలు విరాళం తో పాటు ప్రభుత్వం మంజూరు చేసిన 20 లక్షల వ్యయంతో ఆలయ పునర్మాణ పనులు చేపట్టారు. ఈనెల 28వ తేదీన పున ప్రతిష్టకు సంబంధించి 26 27 తేదీల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హెూమాలు నిర్వహిస్తున్నట్లు దాతలు తెలిపారు. పురాతన ఆలయం కావడంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గత శివలింగం అలానే ఉంచి మిగిలిన నిర్మాణ పనులు అంతా కొత్తగా చేపట్టినట్లు తెలిపారు. 28వ తేదీన పున ప్రతిష్ట సందర్భంగా 5000 మందికి అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ఒంగోలులో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించిన ప్రకాశం జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ అబ్దుల్ రహీమ్





**ఒంగోలు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

ఒంగోలు లో ప్రకాశం జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ అబ్దుల్ రహీమ్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ అర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని, ఆర్థిక వ్యవహారాలు రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన ఆర్థిక సంస్థల ద్వారా చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంస్థలలో ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్మన్ ద్వారా పరిష్కారం పొందవచ్చు అన్నారు,రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ మరియు కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను వివిధ మండలాల్లో స్థాపిస్తున్నారు. ప్రకాశం జిల్లా నాబార్డ్ డిడిఎం రవి కుమార్ మాట్లాడుతూ ఈ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సేవలను ఉపయోగించుకొని అందరూ కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. బ్యాంకులో అందించే సేవింగ్ పథకాలను, రుణ పథకాలను, బీమా పథకాలను, సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, మరియు సైబర్ క్రైమ్స్ గురించి డిజిటల్ చెల్లింపు వ్యవస్థ గురించి సామాజిక భద్రత పథకాల గురించి పూర్తి అవగాహన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ అబ్దుల్ రహీమ్ ,నాబార్డ్ డీడీఎం రవి కుమార్ ,సీఎఫ్ ఎల్ ప్రాజెక్ట్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రవి తేజ పాల్గొన్నారు, ఆర్థిక అక్షరాస్య కేంద్ర ప్రారంభోత్సవానికి విచ్చేసినటువంటి అందరికీ సి ఎఫ్ ఎల్ ప్రాజెక్ట్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్ మరియు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రవితేజ మరియు ఒంగోలు సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ ధన్యవాదాలు తెలియజేశారు.

## త్వరలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబీఎన్ క్యాంపెయిన్ : తెలుగుయువత



**ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు, ఎంపీ కింజరపు రామ్మోహన్ నాయుడు మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మై ఫస్ట్ ఓట్ ఫర్ సి బి ఎన్ పేరిట క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... 2024 ఎన్నికలలో మొట్టమొదటిసారిగా ఓటు వేయబోతున్న విద్యార్థులు, మహిళలు, యువత ఆలోచించి రేపటి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం ఓటు వేయాలని కోరారు. యువత భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం అని, రాష్ట్రంలో నిరుద్యోగం లేని ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు తోనే సాధ్యమని తెలిపారు. నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగం వచ్చేదాకా మూడువేల రూపాయల నిరుద్యోగ భృతి మరియు 20 లక్షల ఉద్యోగాలు రేపు టిడిపి అధికారంలోకి రాగానే చేపడుతా మని హామీ ఇచ్చారనేది గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధి, ఐటి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేసింది చంద్రబాబు అని తెలిపారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చంద్రబాబుకు ఓటు వేసి ముఖ్య మంత్రిని చేయాలని కోరారు. త్వరలో మా మొదటి ఓటు చంద్రబాబుకే అనే క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు దొడ్డా శేషాద్రి, తెలుగు యువత నాయకులు పొట్ల గోవిందు, కొత్త భాస్కర్, చేదూరి కిషోర్, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు వేముల నాగరాజు, తెలుగు మహిళ అధ్యక్షురాలు రవణమ్మ, చంటి, రంజిత్, రమేష్, కర్రావుల రాజేంద్ర, చల్లా వెంకటేశ్వర్లు, నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ షేక్ అజారుద్దీన్ పాల్గొన్నారు.

## మద్దతివ్వండి గెలిచోస్తా-గుద్దంటి చంద్రమౌళి



**చీరాల, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

చీరాల నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు దరఖాస్తు చేశానని పార్టీ పెద్దలు ఆశీర్వాధిస్తే గెలుస్తానని బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి మాజీ జెడ్పిటీసీ గుద్దంటి చంద్రమౌళి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను కోరారు. గురువారం పర్చూరు టీడీపీ రా కదలిరా సభ ప్రాంగణంలో చీరాల అసెంబ్లీ టికెట్ కేటాయింపుకు మద్దతివ్వాలని బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు శాసనసభ్యులు, ఏలూరి సాంబశివరావు, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ని కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి గుద్దంటి చంద్రమౌళి మాట్లాడుతూ టీడీపీ పెట్టిన నాటి నుంచి పార్టీ కోసం కృషి చేస్తున్నానని పార్టీ చీరాల ఎమ్మెల్యే గా అవకాశం కల్పిస్తే గెలిచోస్తానని అన్నారు. అత్యధికంగా చేనేతలు ఉన్న చీరాల లో అవకాశం సీనియర్ నాయకుడిగా తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్ లను కోరామని పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు,ఎర్రకులప్రసాదు, సయ్యద్ ముతహర్, సేలందేవరాజు, పొట్టేటి పాండు,సాంబార్ నరసింహ,గుర్రం తిరుమలేశరావు,తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్ద పై పరిశీలన

**కోట, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**



కోట మండలంలోని కొక్కుపాడు గ్రామంలో ఉన్న మండల ప్రజాపరిషత్ స్కూల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద పథకాన్ని కోట మండల విద్యాశాఖ అధికారి ధారా. మస్తానయ్య గురువారం క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ దారా మస్తానయ్య మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలో మిడ్ డే మీల్స్ ను నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ భోజనం తయారు చేసే సమయాల్లో ఎలాంటి లోపాలు లేకుండా సక్రమంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకవేళ జగనన్న గోరు ముద్ద నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. కొండయ్య,వినతాలు ఉన్నారు.

# తూ తూ మంత్రంగా సాగిన ప్రజాభిప్రాయ సేకరణ

**గూడూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**



గూడూరు లో తూతూ మంత్రంగా సాగిన ప్రజాభిప్రాయ శేఖరణ ఎటువంటి టముకు కానీ దండోరా కానీ వేయకుండా ప్రజాభిప్రాయ శేఖరణ చేయడానికి కారణం ఏంటి అని ప్రశ్నించిన దేగా రవిరాఘవేంద్ర.శ్రీనివాస మైన్ లో పార్టనర్ అయిన నన్ను పోలీస్ లతో బెదిరించి,దూరం పెట్టి,ఈరోజు కోట్ల రూపాయలు సంపద దోచుకునేందుకు ఈరోజు ప్రజాభిప్రాయశేఖరణ పేరుతో కార్యక్రమం అని తన ఆవేదన వెలిబుచ్చిన శ్రీనివాస మైన్ లో ఒక భాగస్వామి విజయ్ భాస్కర్.నిజానికి శ్రీనివాస మైన్ లో పార్టనర్ అయిన విజయ్ భాస్కర్ కి రావాల్సిన వాటా ఇచ్చేసి, అతనికి రావాల్సిన బకాయిలు ఇచ్చేసిన తరువాత అతనిని పక్కన పెట్టడం సమంజసం అంటున్న తిరుపతి జిల్లా అట్రాసిటీ మెంబెర్ మాకాని వెంకటేశ్వర్లు దళిత కులానికి చెందిన విజయ్ భాస్కర్ కి న్యాయం జరిగే వరకు, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్ టీ, బీసీ మైనారిటీ యునైటెడ్ ఫోరమ్ విజయ్ భాస్కర్ కి అండగా ఉండి, పోరాడతాం అని, అవసరం అయితే ధర్నా కూడా చేస్తామని అధికారులను హెచ్చరించినఎస్ సి , ఎస్ టీ , బీసీ , మైనారిటీ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్.తిరుపతి జిల్లా గూడూరు మండలం లోని తుంగపాలెం గ్రామం లోని శ్రీనివాస మైన్ గురించి ప్రజాభిప్రాయ శేఖరణ తిరుపతి జిల్లా రెవిన్యూ అధికారి సమక్షంలో జరిగింది. కానీ ఆ ప్రక్రియ మొత్తం తూతూ మంత్రం గా సాగిందని, వ్యవహారం మొత్తం డబ్బే ప్రదానం గా సాగిందని, శ్రీనివాస మైన్ లో ఒక భాగస్వామి అయిన విజయ్ భాస్కర్ తెలియజేసారు. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ,2013లో నేను భోజిరెడ్డి, మరో ఏడుమంది కలిపి మొత్తం తొమ్మిది మంది భాగస్వామ్యం గా శ్రీనివాసమైన్ ని దాదాపు 6కోట్ల రూపాయలకు కొనుగోలు చేసాము.1819-1లో 166ఎకరాలలో శ్రీనివాస్ మైన్ని కొనుగోలు చేశామని, అప్పటి నుండి అందరు కలిసి వ్యాపారం చేసే వాళ్ళం అని తెలిపారు.అంతకుముందు నేను, గురవయ్య నాయుడు మాత్రమే శ్రీనివాస్ మైన్ లో మైనింగ్ చేసేవాళ్ళం. తరువాత కాలంలో భోజిరెడ్డి మాతో కలవడం,ఆ తరువాత మిగతా వాళ్ళు కూడా రావడం జరిగింది అన్నారు. కానీ దళితుడు అయిన నా వాటా తక్కువ వుంది అని వాళ్ళు మైన్ ని తమ చేతుల్లోకి తీసుకొని వ్యాపారం చేయడం,అప్పటి నుండి మైన్ కి సంబందించిన లెక్కలు చూపకపోవడం తో రెండు సార్లు మైన్ లో పనులు జరగకుండా ఆపడం తో, లెక్కలు చెబుతాం అని చెప్పి ఉన్న సరుకు నుచాలా వరకు అమ్మేసి, గురవయ్య నాయుడు దగ్గరికి వెళ్ళి నాతో సంబంధం లేకుండా భోజి రెడ్డి మేనేజింగ్ పార్టనర్ గా వ్యవహారిస్తూ,వాళ్ళు మైన్ ని స్వాధీనం చేస్కోవడం జరిగింది.అంతేకాకుండా మైనింగ్ అధికారులకు ఈ మైన్ లోని ఖనిజసంపద మొత్తం మాది అని చెప్పి అమ్ముకోవడం జరిగింది.అసలు ఈ మైనింగ్ లో భాగస్వామి అయిననన్ను దళితుడు నని పక్కన పెట్టి, మైనింగ్ పెద్ద అధికారులు ద్వారా శ్రీనివాస మైన్ ను మళ్ళీ ఛేజిక్కించుకునేందుకు, నాపై పోలీస్ లను పంపించి, బెదిరించడం తో అక్కడ కు వెళ్లడం మానేసాను అని తెలిపారు.అంతేకాకుండా కులదూషణ కూడా చేసినట్లు తెలిపారు.ఈరోజు ప్రజాభిప్రాయశేఖరణ చేస్తున్నట్లు తెలిపిన,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జిల్లా రెవిన్యూ అధికారికి చివరిగా ఒక విన్నపం అది ఏంటంటే ఈ శ్రీనివాసమైన్ లో నా వాటా తేలేవరకు, మళ్ళీ నన్ను భాగస్వామి గా చేర్చుకునే వరకు ఇక్కడ ఎటువంటి అనుమతులు ఇవ్వొద్దని తెలిపుతూ తనకు న్యాయం చేయాలని అధికారులు విన్నవించుకున్నారు. ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర మాట్లాడుతూ, అసలు ఇక్కడ ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్నట్లు ఎటువంటి సమాచారం కానీ దండోరా గాని చేయకపోవడానికి కారణమేంటి, శ్రీనివాస మైన్ లో భాగస్వామి అయిన విజయ్ భాస్కర్ ను పక్కన పెట్టడానికి కారణం ఏంటి కేవలం అతడు దళితుడైనందుకేనా అని అధికారులను ప్రశ్నించారు. శ్రీనివాస మైన్ కి మధ్యలో రోడ్డు ఉండడంతో, అనునిత్యం బస్సులు ఆటోలు బైక్లలో ఎంతోమంది ప్రయాణిస్తుంటారని, అలాగే స్కూల్ విద్యార్థులు కూడా ఇదే దారిన వెళుతుంటారని, పైగా ఇదే శ్రీనివాస మైన్ లో దాదాపు ముగ్గురు పైగా చనిపోవడం, చాలా పశువులు చనిపోవడం జరిగింది. ఇంతకుముందు మైనింగ్ వల్ల ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను అలాగే వదిలేసి ఈరోజు ప్రజాభిప్రాయ సేకరణ చేయడంలో మతలబు ఏంటి. శ్రీనివాస మైన్ లో ఉన్న కోట్ల రూపాయలు సంపదను దోచుకోవడానికేనా అని దేగ రవి రాఘవేంద్ర అధికారులనుద్దేశించి మాట్లాడారు. అధికారులు మరొకసారి పునరాలోచించి చుట్టుపక్కల గ్రామాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని ఎక్కడ మైన్ లో మైనింగ్ చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాల్సిందిగా, అలాగే దళితుడైన విజయ్ భాస్కర్ కు న్యాయం చేయవలసిందిగా అధికారులకు తెలియజేశారు. తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నెంబర్ మా కాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 2013లో శ్రీనివాస మైన్ కొనుగోలు చేసేటప్పుడు పనికొచ్చిన విజయ భాస్కర్, నేను పనికిరాని దళితుడు అయ్యాడా అని శ్రీనివాస మైన్ మేనేజింగ్ పార్ట్నర్ భోజిరెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. ఒక దళితులకు అన్యాయం జరిగితే తాము ఎటువంటి పోరాటానికైనా సిద్ధమన్నారు. కాబట్టి శ్రీనివాస మైన్ మేనేజింగ్ పార్ట్నర్లు మరొకసారి ఆలోచించి దళితులైన విజయభాస్కర్ కు న్యాయం చేయాలని పత్రికా సమావేశంలో తెలియజేశారు. మరొక స్థానికుడైన చింతగుంట ప్రశాంత్ మాట్లాడుతూ, ఈ శ్రీనివాస మైనింగ్ పరిధిలో 20 అడుగుల దూరంలో లేఔట్స్ కలవు. ఈ మైన్ లో బ్లాస్టింగ్ చేయడం వలన నీళ్లు కలుషితం అవుతాయి. నిమ్మ వరి పంటలపై దుమ్ము కమ్మేసి దిగుబడి తగ్గుతుంది. కాబట్టి శ్రీనివాస మైన్కి అనుమతులు ఇవ్వద్దని జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యునైటెడ్ ఫోరం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ గురు విజయ్ కుమార్, ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

# వీసా, మాస్టర్ కార్డ్స్‌కు ఎదురుదెబ్బ!

**లావాదేవీలపై ఆర్బీఐ ఆంక్షలు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15(శ్రీచక్ర):**

నిబంధనలు పాటించి బ్యాంకులు, ఆన్‌లైన్ పేమెంట్ సంస్థలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరడా ఝులిపిస్తోంది. రూల్స్ ఉల్లంఘించినందుకు చర్యలు చేపడుతోంది. వాటి లావాదేవీలపై ఆంక్షలు విధిస్తోంది. ఇటీవల పేటీఎంపై ఆంక్షలు విధించగా, ఇప్పుడు మరో చెల్లింపుల సంస్థలకు షాకిచ్చింది. %ూఖవ్ఎ%పై చర్య తర్వాత కార్డ్ చెల్లింపు గేట్‌వేలు వీసా, మాస్టర్ కార్డ్, అమెక్స్, డైనర్‌లకు రిజర్వ్ బ్యాంక్ పెద్ద దెబ్బ వేసింది. కమర్షియల్ కార్డులను ఉపయోగించి విక్రేతలకు చెల్లింపులు చేయడాన్ని ఆర్‌బిఐ ఇటీవల నిషేధించింది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఈ నిషేధం ఎందుకు విధించిందనే దానిపై స్పష్టమైన సమాచారం రాలేదు. మీడియా నివేదికల ప్రకారం.. కేవైసీ లేని వ్యాపారులకు ఈ కంపెనీల కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ గుర్తించింది. అయితే ఇప్పటికీ కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. కొన్ని పెద్ద లావాదేవీల్లో మోసం, మనీలాండరింగ్ జరిగినట్లు ఆర్బీఐ అనుమానిస్తోంది. ఇలాంటి ఆరోపణల కారణంగా పేటీఎంపై కూడా బ్యాంక్ చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. మార్చి 1 నుంచి పేటీఎం బ్యాంకు లావాదేవీలు నిలిచిపోతాయి. ప్రస్తుతం యూపీఐ చెల్లింపు ప్లాట్‌ఫారమ్ ఈడీ విచారణను ఎదుర్కొంటోంది. కేవైసీని అనుసరించని చిన్న వ్యాపారులు చేసే లావాదేవీలపై ఆర్బీఐ చర్యలు చేపడుతోంది. దీని తరువాత, కొన్ని ఫిన్‌టెక్‌లు అటువంటి లావాదేవీలను నిలిపివేయడం గురించి ఆలోచించవలసి ఉంటుంది. వాస్తవానికి, %జతీవ,ూఖవ్ఎ, చీశీదీతీశీఎవతీ% వంటి యాప్‌లు కస్టమర్‌లు కార్డ్ ద్వారా ఛార్జీని చెల్లించడానికి అనుమతిస్తాయి. సాధారణంగా వ్యాపారాలు నెట్ బ్యాంకింగ్ లేదా %=+ూ% వంటి ఆర్బీఐ నుండి బల్క్ బదిలీ ద్వారా చెల్లింపులు చేస్తాయి. కార్డ్‌ల ద్వారా వ్యాపార విక్రేతలకు చెల్లింపులు చేసే ప్రక్రియను అభివృద్ధి చేసిన ఫిన్‌టెక్, కార్డ్ నెట్‌వర్క్‌లు తప్ప ఈ రంగంలో కార్డ్ చెల్లింపులు సాధారణంగా ఉపయోగించడం ఉండదు. ఫిన్‌టెక్ విక్రేతలు, ఎన్‌క్యాష్, పేమేట్ వంటి సరఫరాదారులు చెల్లింపు వంటి వ్యాపార అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెల్లింపు సౌకర్యాలను అందిస్తారు.

# ఘనంగా నానాజీ జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**గూడూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం మాజీ చైర్మెన్ తానంకి నానాజీ జన్మదినం సందర్భంగా జ్యోతి కాటా దగ్గర జరుగుతున్న జన్మదిన వేడుకలలో పాల్గొని వారికి శుభాకంక్షులు తెలిపిన -పాశిం సునీల్ కుమార్ ,మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ మీడియాతో మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామిక వేత్త , మా మార్గదర్శి శ్రీ కొండేపాటి గంగా ప్రసాద్ బావమరిది, సౌమ్యులు, మా శ్రేయోభిలాషి నానాజీ జన్మదినం సందర్భంగా పట్టణంలో అందరూ పలు సేవా కార్యక్రమాలు చేసారు ఇక్కడ రక్త దానం శిభిరం ఏర్పాటు చేసారు వారు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని , ఆ భగవంతుడు వారికి వారి కుటుంభ సభ్యులకు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు అందించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దగా డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ నిర్వహించాలి

- **భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్**

**గూడూరు రూరల్, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**



నిరుద్యోగులను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి భారతీయ జనతా యువ మోర్చా బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గారి ఆదేశాల మేరకు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ గారి బీజేవైఎం తిరుపతి జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి సూచనల మేరకు స్థానిక భారతీయ జనతా యువమోర్చా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ, 2014లో మెగాడీఎస్సి పేరుతో 25వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి గారు, ఇప్పుడు 6000 పోస్టులతో కేవలం నిరుద్యోగుల్ని దగా చేసేందుకు దగా డీఎస్సీ నిర్వహిస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు, ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి వైఖరి మార్చుకొని ఖాళీగా ఉన్నటువంటి టీచర్ పోస్టు అన్నిటిని భర్తీ చేసి 30 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమం తప్పదని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో నగర పట్టణ అధ్యక్షులు శివశంకర్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటి - భవిష్యత్‌కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచారం

**గూడూరు రూరల్, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**



గూడూరు పట్టణం 7వ వార్డు అశోక్ నగర్ ప్రాంతం నందు స్థానిక ప్రజలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరాచక పాలన గురించి వివరించి,నవరత్నాల పేరుతో అందరిని మోసం చేసిందని తెలుపుతూ రాష్ట్రం మరల తిరిగి అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని, చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్ సతీమణి శ్రీమతి సంధ్యా రాణి స్థానిక వార్డు నాయకులు తూపిలి శ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్లు తూపిలి ప్రకాష్, పిండి రాజ్యలక్ష్మి,ఆరవ శ్రీనివాసులు,పూడి సురేష్,అల్లూరు పార్ధ సారధి,చిల్లకూరు రవికుమార్, తదితరులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణం అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, పచ్చవ నరసింహ నాయుడు,యదనపర్తి జనార్దన్ రెడ్డి,గాయం రమణయ్య,గురవయ్య,శివప్రసాద్ గౌడ్,మహిళలు గుండాల బారతి,నెలటూరు సుప్రజ,సుధ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గూడూరు రైల్వే స్టేషన్లో మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



**గూడూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

గూడూరు రైల్వే స్టేషన్లో మద్యం తరలిస్తున్న వ్యక్తిని గూడూరు రైల్వే పోలీసులు అరెస్టు చేసారు. రైల్వే యస్సై కొండపనాయుడు మీడియాకు తెలిపిన వివరాల మేరకు.. ఎన్నికల సమయం కావడంతో ప్రతినిత్యం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా నెల్లూరు రైల్వే సిఐ భుజంగరావు సూచనల మేరకు గురువారం వేకువ జామున గూడూరు రైల్వే స్టేషన్ ఒకటో నంబర్ ఫ్లాట్ ఫాం చివర దక్షిణం వైపు తనిఖీలు నిర్వహిస్తుండగా.. నెల్లూరుకు చెందిన పెద్దిరెడ్డి కృష్ణ అనే వ్యక్తి అనుమానాస్పదంగా ఉండటంతో విచారించి తనిఖీ చేయడంతో అతనివద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన సిల్వర్ కప్ బ్రాందీ బాటిళ్ళు ఒక లీటరువి 39, 750 మిల్లీ లీటర్ల బాటిళ్ళు మరో నాలుగు, మొత్తం 43 బాటిళ్ళను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచినట్లు ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు.

## వైకాపా గెలుపుకు అందరూ సహకరించాలి

- **ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మేరిగ మురళీధర్ మేరిగ కు ఘనస్వాగతం పలికిన కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు**



**గూడూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

వైకాపా గెలుపుకు నాయకులు కార్యకర్తలు ప్రజలు సహకరించాలని ఎన్నికల సన్నాహక సమావేశంలో నాయకులను ఎమ్మెల్సీ మరియు గూడూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జి మేరిగ మురళీధర్ పిలుపునిచ్చారు.గురువారం కందలి పరిధిలోని చెమిర్తి గ్రామంలో సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేరిగ మురళీధర్ పాల్గొన్నారు. మేరిగ కు సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు భారీ గజమాలతో మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ పార్టీ గెలుపుకు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ సహకరించాలని రాను ఎన్నికల్లో వైకాపా విజయాన్ని తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు.

## కాన్సర్‌తో బాధపడుతున్న మహిళ కి జనసేన నయీమ్ సాయం

- **సోషల్ మీడియా లో వచ్చిన కదనానికి స్పందించి మహిళ కు సాయం చేసిన నయిమ్**
- **సేవాగుణం లో తనకి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తి అని చెబుతున్న జనసేన నయీమ్**
- **క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళ కు రెండు నెలలకు సరిపడా బియ్యం, పప్పులు, ఐదు రకాల దుస్తులు సహాయం చేసిన నయీమ్**
- **గూడూరు పట్టణం లోని సాయిరాం చారిటీస్ లోని వృద్ధులు, అనాధ లకు దుప్పట్లు పంపిణీ చేసిన నయీమ్**



**గూడూరు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**

గూడూరు లో జనసేన నయీమ్ జన్మదిన వేడుకలు ఆత్మీయులనడుమ ఘనంగా జరిగాయి. ఆత్మీయులు, జనసైనికులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నయీమ్ అభిమానులు, అనుచరులు, జనసైనికులు.తిరుపతి జిల్లా గూడూరు పట్టణానికి చెందిన జనసేన నయీమ్ మాట్లాడుతూ, తాను కష్టపడి చదువుకొని, సొంతంగాఅల్ ఇస్లాం పేరుతో దుకాణం ఏర్పాటు చేసుకొని, జనసేన అధినేత అభిమానిగా ఉంటూ, ఆయన పార్టీ పెట్టిన వెంటనే ఆయన ఆశయాలు ఆలోచనలు నచ్చి జనసేన పార్టీ లో చేరడం జరిగింది. అప్పటి నుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఎక్కడో ఒక దగ్గర కేక్ కట్ చేసి,రక్తదానం కార్యక్రమం చేయడం జరిగేది. ఎంతోమంది పేదలకు, నిరాశ్రయులకు తనకు తోచిన సాయం చేస్తూ, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్తుండే వ్యక్తి జనసేన నయీమ్. కరోనా సమయంలో ఎంతోమంది నిరాశ్రయులకు భోజనం,శానిటైజర్ లు అందజేయడం జరిగింది. అలా సేవా కార్యక్రమాలు చేస్తున్న తరుణం లో ఒకరోజు సోషల్ మీడియా లో గూడూరు మండలం లోని విందూరు గిరిజన కాలనీ లో క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళ గురించి కదనం గురించి జర్నలిస్ట్ సతీష్ అన్న చెప్పడం తో స్పందించి ఈరోజు ఆమెకు నేనున్నాను అంటూ,ఈరోజు పండ్లు, బియ్యం, సరుకులు, బట్టలు, దుప్పట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నాతో పాటు నా మిత్రుడు సునీల్ పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం చేయడం సంతోషం గా ఉందన్నారు. అలాగే ప్రతీ నెల తన వంతుగా ఈ మహిళ కు 2000రూపాయలు ఆర్థిక సహాయంచేస్తానని తెలియజేసారు.అలాగే ఈరోజు పొద్దున్న సాయిబాబా గుడి దగ్గర 50మంది వృద్ధులు, అనాధలకు టిఫిన్అందజేయడం జరిగింది అన్నారు. అలాగే గూడూరు పట్టణం లోని సాయిరాం చారిటీస్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ఆశ్రమం లో ని నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఆశ్రమం లోని నిరాశ్రయులు, ఇలాంటి సేవా కార్యక్రమంచేస్తున్న జనసేన నయీమ్ నిండునూరేళ్ళు జీవించాలని ఆశీస్సులు ఇచ్చారు.మధ్యాహ్నం గూడూరు పట్టణం లోని వీదులలో సంచరించే నిరాశ్రయులకు 50 చికెన్ బిరియానిపాకెట్స్ ను పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఈరోజు ఎవరికైనా రక్తం అవసరం అయితే రక్తదానం చేసేందుకు తాను సిద్ధం గా ఉన్నానని నయీమ్ తెలిపారు.జనసైనికులు, నయీమ్ అభిమానులు మాట్లాడుతూ, ముందుగా నయీమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నయీమ్ నిండునూరేళ్ళు సిరిసంపదలు ఆయురారోగ్యాలతో జీవించేలా దేవుడుఆశీర్వదించాలన్నారు.నయిమ్ స్నేహితుడు, సాయి ధరమ్ తేజ్ గూడూరు డివిజన్ ఫ్యాన్ అధ్యక్షుడు బి.సునీల్ మాట్లాడు తూ, నయీమ్ పుట్టినరోజు సందర్భంగా పదివేలు రూపాయలు వివిధ కార్యక్రమాలు చేసేందుకు తనవంతు సహాయం చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసైనికులు పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు ప్రసన్న,చిన్ని, నాగేంద్ర బాబూ, సాయికుమార్, కిషోర్, పవన్, గోపి పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఎస్కే గౌస్ మొహిద్దీన్‌కు సత్కారం

- **కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశావహులు ఎంటెక్ బాబు ఆద్వర్యంలో సన్మానం**

**సత్యవేడు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) :**



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని వరదయ్య పాలెం మండలానికి చెందిన ఎస్కే గౌస్ మొహిద్దీన్ కు కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు మేరకు తిరుపతి జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు యార్లపల్లి గోపి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ మజీద్ పటేల్ కలిసి సత్యవేడు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు గా అవకాశం కల్పించారు.ఈ నేపథ్యంలో నే కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ అభ్యర్థి ఆశావహులు ఎంటెక్ బాబు మైనారిటీ అధ్యక్షుడు ని శాలువతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గ స్థాయిలో బలపరచడానికి మైనారిటీలు ను కలుపుకుని ముందుకు వెళ్లాలని వారికి ఏ సమస్యలు వచ్చినా వాటిని పరిష్కారం చేసే విధంగా ఉండాలని కోరారు.అధిష్టానం ఈ అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఈ బాధ్యతలు ను నా కర్తవ్యం గా తీసుకుని పార్టీ కి సేవ చేయడానికి ముందుకు వచ్చానని గౌస్ మొహిద్దీన్ తెలిపారు.ఏది ఏమైనా సత్యవేడు లో కాంగ్రెస్ జెండా ఎగుర వేసే దిశగా మేమంతా కలిసి పనిచేస్తాం అని పేర్కొన్నారు.

## "ఊరు పేరు భైరవకోన"రిలీజ్‌కి తొలగిన అడ్డంకులు

సందీప్ కిషన్ హీరోగా వీఐ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన "ఊరు పేరు భైరవకోన" సినిమా విడుదలను నిలుపుదల చేయాలని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో విశాఖపట్నంకు చెందిన ప్రముఖ ఫిలిం డిస్ట్రిబ్యూటర్ బత్తుల సత్యనారాయణ (వైజాగ్ సతీష్) కేసు వేసిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్, ఎ.కె.ఎంటర్ టైన్మెంట్స్ అధినేతలు, ప్రముఖ నిర్మాతలు అనిల్ సుంకర, గరికపాటి కృష్ణ కిషోర్ తనను నమ్మించి మోసం చేశారని బత్తుల సత్యనారాయణ (సతీష్, వైజాగ్ ) అందులో పేర్కొన్నారు. ఆ మధ్య వచ్చిన "ఏజెంట్ సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులు మూడు రాష్ట్రాలు అయిన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటకలకు ఐదు సంవత్సరాల పాటు తనకు చెందిన గాయత్రి దేవి ఫిలిమ్స్ కు అందజేస్తామని అగ్రిమెంట్ నాకు రాసిచ్చి, తన వద్ద నుంచి 30 కోట్ల రూపాయలు తీసుకుని, అగ్రిమెంట్ ప్రకారం హక్కులు ఇవ్వకుండా వారు మోసగించారని పేర్కొన్నారు. మూడు రాష్ట్రాలకు కాకుండా కేవలం విశాఖపట్నం జిల్లా వరకు మాత్రమే హక్కులు ఇచ్చారని, ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో తదుపరి సినిమా విడుదలకు ముందు నా డబ్బులు చెల్లిస్తామని, లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ ఇచ్చి కూడా వారు సమాధానం చెప్పడం లేదని అన్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో నేను న్యాయం కోసం కోర్టుకు ఎక్కానని చెప్పారు. తన డబ్బులు ఇచ్చేంతవరకు సినిమా విడుదల కాకుండా స్టే విధించాలని కోరుతూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో కేసు వేసిన నేపథ్యంలో గురువారం వాదనలు జరిగాయి. ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు న్యాయమూర్తి సినిమా మీద స్టే విధించే కేసును ఏప్రిల్ 12కి వేశారు. దీంతో ఇప్పటివరకు సినిమాకు ఉన్న అడ్డంకులు తొలగినట్టు అయింది.






## ఓటీటీ లోకి రాబోతున్న ఎమోషనల్ లవ్ స్టోరీ

మణికందన్, శ్రీ గౌరిప్రియ హీరోహీరోయిన్లుగా నటించిన లేటెస్ట్ మూవీ ట్రూ లవర్..ఈ చిత్రానికి ప్రభురామ్ వ్యాస్ దర్శకత్వం వహించాడు. తమిళంలో లవర్ పేరుతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మూవీని తెలుగులో ట్రూ లవర్‌గా డైరెక్టర్ మారుతి మరియు బేబీ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్ కలిసి రిలీజ్ చేశారు.యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ ఈ మూవీని తెరకెక్కించాడు. కాలేజీ రోజుల నుంచి అరుణ్ (మణికందన్), దివ్య (శ్రీగౌరిప్రియ) ప్రేమించుకుంటారు. ప్రతి విషయంలో దివ్యను అనుమానిస్తుంటాడు అరుణ్. ఆమె మరొకరితో క్లోజ్‌గా మాట్లాడినా అస్సలు సహించలేడు. అరుణ్ ప్రవర్తనకు విసిగిపోయిన దివ్య అతడికి బ్రేకప్ చెప్పాలని ఎన్నో సార్లు అనుకుంటుంది. దివ్య తన ఫ్రెండ్స్‌తో కలిసి వెళ్లిన ఓ టూర్‌కు ఆమె వెంట అరుణ్ కూడా వెళతాడు..అక్కడ ఏం జరిగింది..అరుణ్‌లో మార్పు వచ్చిందా..దివ్య ప్రేమను అర్థం చేసుకున్నాడా.. అన్నదే ఈ మూవీ కథ. అపనమ్మకం మరియు అభద్రతా భావంతో కూడిన ఏ ప్రేమ నిలబడదనే పాయింట్‌తో దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ ఈ సినిమాను తెరకెక్కించాడు. ట్రైలర్ మరియు టీజర్స్‌తో ఈ మూవీ తెలుగు ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ కలిగించింది. కానీ కథలో కొత్తదనం లేకపోవడంతో బాక్సాఫీస్ వద్ద పెద్దగా సందడి చేయలేకపోయింది. తమిళంలో మాత్రం డీసెంట్ కలెక్షన్స్ రాబడుతోంది.తమిళంలో లవర్ మూవీ రజనీకాంత్ లాల్ సలామ్ కలెక్షన్స్‌ను బీట్ చేసింది. ఆరు రోజుల్లో ఈ మూవీ పది కోట్ల వరకు గ్రాస్, నాలుగున్నర కోట్ల షేర్‌ను రాబట్టినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం.. ట్రూ లవర్‌లో నటించిన శ్రీ గౌరిప్రియ తెలుగు అమ్మాయి కావడం విశేషం. ఈ భామ వైజయంతీ మూవీస్‌లో వచ్చిన 'మెయిల్ 'మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది . ఇటీవలే ఈ భామ మ్యాడ్ మూవీ తో తెలుగులో పెద్ద హిట్ అందుకున్నది. ఇదిలా ఉంటే ట్రూ లవర్ మూవీ థియేటర్లలో రిలీజైన నెల రోజుల్లోనే ఓటీటీలోకి రాబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా తమిళం మరియు తెలుగు స్ట్రీమింగ్ రైట్స్‌ను డిస్నీ ప్లస్ హాట్ స్టార్ దక్కించుకున్నట్లు సమాచారం.ఎమోషనల్ లవ్ స్టోరీ గా రూపొందిన ట్రూ లవర్ మూవీ మార్చి 8 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు సమాచారం.. మార్చి ఫస్ట్ వీక్‌లో ఓటీటీ రిలీజ్ డేట్‌కు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానున్నట్లు తెలుస్తుంది.

## ఉత్తరాది బాక్సాఫీస్ పై తెలుగు చిత్రాల దండయాత్ర

చిన్న గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్, జాతీయ స్థాయిలో సంచలనాలు నమోదు చేస్తోంది. పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న టాప్ హీరోలు స్థాయిలో రేర్ రికార్డ్‌ను సెట్ చేసింది ఈ . దీంతో గతంలో ఇలాంటి రికార్డ్ క్రియేట్ చేసిన ల గురించి మాట్లాడుకుంటున్నారు ఫ్యాన్స్. సంక్రాంతి బరిలో బిగ్ కాంపిటీషన్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్. మా కు లాంగ్ రన్ ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ముందు నుంచే చెప్పారు. చిన్న గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్, జాతీయ స్థాయిలో సంచలనాలు నమోదు చేస్తోంది. పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న టాప్ హీరోలు స్థాయిలో రేర్ రికార్డ్‌ను సెట్ చేసింది ఈ . దీంతో గతంలో ఇలాంటి రికార్డ్ క్రియేట్ చేసిన ల గురించి మాట్లాడుకుంటున్నారు ఫ్యాన్స్. సంక్రాంతి బరిలో బిగ్ కాంపిటీషన్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్. మా కు లాంగ్ రన్ ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ముందు నుంచే చెప్పారు. ఇప్పుడు ఆ మాటలను నిజం చేస్తూ అన్ బిలీవబుల్ రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది ఈ ఫాంటసీ డ్రామా.పాన్ ఇండియా రేంజ్‌లో రిలీజ్ అయిన హనుమాన్ 30 రోజుల్లో 300 కోట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. కేవలం హిందీలోనే 50 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. నార్త్ ఆడియన్స్‌కు కనెక్ట్ అయితే మన లకు ఏ రేంజ్ వసూళ్లు వస్తాయో మరోసారి ప్రూవ్ చేసింది హనుమాన్.బాహుబలి 2తో తెలుగు నార్త్‌లో సంచలనాలు నమోదు చేయటం మొదలైంది. బాహుబలి 2 బాలీవుడ్‌లో 50 కోట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. ఆ తరువాత సాహో, సలార్, ఆదిపురుష్ లాంటి లతో ప్రభాస్, నార్త్ బాక్సాఫీస్‌లోనూ బాద్‌షాగా అవతరించారు. ట్రిపులార్ తో మరోసారి బాహుబలి 2 మ్యాజిక్‌ను రిపీట్ చేశారు రాజమౌళి. పుష్పరాజ్‌గా నార్త్ ఆడియన్స్ ముందుకు వచ్చిన అల్లు అర్జున్ కూడా సోలోగా రికార్డ్ వసూళ్లతో సత్తా చాటారు.

## రీమేక్ ల తీరుపై చర్చ

సౌత్‌లో సూపర్ హిట్ అయిన లను నార్త్‌లో రీమేక్ చేయటం అన్నది ఎప్పటి నుంచో జరుగుతున్నదే. అయితే ఆ రీమేక్ చేస్తున్న తీరు మీదే ఇప్పుడు చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఇక్కడ ఎమోషనల్ డ్రామాలుగా తెరకెక్కిన లను హిందీలో యాక్షన్ లుగా మార్చి సోల్‌ను దెబ్బ కొడుతున్నారన్న కంప్లయింట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా రిలీజ్‌కు రెడీ అవుతున్న మూవీ విషయంలోనూ ఇదే జరుగుతోంది. విజయ్ హీరోగా తమిళ్‌లో సూపర్ హిట్ అయిన మూవీ తెరి యాక్షన్ డ్రామానే అయినా ఈ లో తండ్రీ కూతుళ్ల రిలేషన్, లవ్ స్టోరి హైలెట్ అయ్యాయి. ఇప్పుడు ఈ ను హిందీలో బేబీ జాన్ పేరుతో రీమేక్ చేస్తున్నారు. ఈ లో బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అంటూ ప్రమోట్ చేస్తున్నారు మేకర్స్.కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ ఖైదీ. తెలుగు, తమిళ భాషల్లో సూపర్ హిట్ అయిన ఈ ను హిందీలో భోళా పేరుతో రీమేక్ చేశారు. బాలీవుడ్ సీనియర్ స్టార్ అజయ్ దేవగన్ స్వయంగా నటించి దర్శకత్వం వహించిన ఈ మూవీ విషయంలో కూడా యాక్షన్ మెయిన్‌గా హైలెట్ అయ్యింది. భోళాలో ఎమోషన్స్ కన్నా యాక్షన్ పార్ట్‌కే ఎక్కువగా ఇంపార్టెన్స్ ఇచ్చారు మేకర్స్. ఒరిజనల్ వర్షన్‌లో రెండు, మూడు సాలిడ్ యాక్షన్ సీన్స్ మాత్రమే ఉన్నాయి. మిగతా అంతా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఎమోషనల్ డ్రైవ్‌లా సాగుతుంది. కానీ ఖైదీ నార్త్ వర్షన్‌ను పూర్తిగా మార్చేశారు మేకర్స్. విజువల్స్ పరంగా భోళా గ్రాండ్‌గా అనిపించినా... ఖైదీలా మనసును తాకలేదన్న కామెంట్స్ వినిపించాయి. గతంలోనూ కొన్ని సౌత్ లను ఇలాగే యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌గా మార్చేశారు నార్త్ మేకర్స్. ముఖ్యంగా టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన సౌత్ రీమేక్స్ విషయంలో ఇలాంటి మార్పులు ఎక్కువగా జరుగుతున్నాయి. సౌత్‌లో సూపర్ హిట్ అయిన వర్షం, క్షణం, తడాకా లను హిందీలో రీమేక్ చేసిన టైగర్.. ఆ ల్లో కథ మొత్తాన్ని పక్కన పెట్టేసి యాక్షన్ సీన్స్‌తో నింపేశారు. ఇప్పుడు బేబీ జాన్ విషయంలోనూ అదే జరుగుతుండటంతో ఈ రిజల్ట్ విషయంలో అనుమానాలు కలుగుతున్నాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**